# చట్టం

సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

నిజామాబాద్
బుధవారం
28.05.2025

సంపుటి : 15 సంచిక: 256
పేజీలు: 8 వెల: రూ. 5

ఎడిటర్ : సిరిగాద ప్రసాద్




## జొకో వేట షురూ

తన సుదీర్ఘ కెరీర్‌లో ఏడాదిన్నర కాలంగా ఊరిస్తున్న 25వ గ్రాండ్‌స్లామ్ వేటలో ఉన్న సెర్బియా దిగ్గజం నొవాక్ జొకోవిచ్.. ఫ్రెంచ్ ఓపెన్‌ను విజయంతో ఆరంభించాడు. మంగళవారం జరిగిన పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్‌లో ఆరో సీడ్ జొకో.. 6-3, 6-3, 6-3తో మెకంజీ మెక్‌డొనాల్డ్ (యూఎస్)ను వరుస సెట్లలో చిత్తు చేశాడు. ప్రత్యర్థి నుంచి కనీస ప్రతిఘటన కూడా లేకుండానే జొకో మ్యాచ్‌ను ముగించాడు. సోమవారం రాత్రి ముగిసిన పోరులో ఒకటో సీడ్ యానిక్ సిన్నర్.. 6-4, 6-3, 7-5తో ఆర్థర్ (ఫ్రాన్స్)పై అలవోక విజయం సాధించాడు. మూడో సీడ్ అలగ్జాండర్ జ్వెరెవ్.. 6-3, 6-3, 6-4తో లర్నర్ టైన్ (యూఎస్)ను ఓడించాడు. కాగా స్టార్ ప్లేయర్ డేనియల్ మెద్వెదెవ్‌కు మాత్రం తొలి రౌండ్‌లోనే షాక్ తగిలింది. మెద్వెదెవ్.. 5-7, 3-6, 6-4, 6-1, 5-7తో కామెరూన్ నోరీ (బ్రిటన్) చేతిలో ఓటమి పాలయ్యాడు. మహిళల సింగిల్స్‌లో కోకో గాఫ్ (అమెరికా) 6-2, 6-2తో ఒలివియా (ఆస్ట్రేలియా)పై నెగ్గగా.. మూడో సీడ్ జెస్సికా పెగుల (యూఎస్) 6-2, 6-4తో టొడొని (రొమానియా)ను చిత్తు చేసి రెండో రౌండ్‌కు ముందంజ వేసింది.

# భూ భారతి పేద రైతుల చుట్టం

- ఇప్పటికే 90 శాతం ధాన్యం సేకరణ
- రైతులకు రూ.12,184 కోట్ల చెల్లింపులు
- ఖరీఫ్‌కు విత్తనాలు, ఎరువులు సిద్ధం
- వానలపై అప్రమత్తంగా ఉండాలి
- కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలి
- నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే పీడీ యాక్ట్
- ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో అందించాలి
- మంత్రులు, అధికారులతో సీఎం రేవంత్



ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం పేద రైతుకు చుట్టమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ చట్టం ప్రజలకు మరింత చేరువ చేసేలా అవగాహన సదస్సులు నిర్వహించాలని అధిరులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్ మంత్రులు, అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రధానంగా ధాన్యం సేకరణ, ఇందిరమ్మ ఇండ్లు, భూ భారతి, రుతుపవనాలు, వానాకాలం పంటల సాగుపై చర్చించారు.

**చట్టం, హైదరాబాద్:** గత ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన ధరణి రైతుల పాలిట భూతంగా మారిందని, ప్రజా ప్రభుత్వం తెచ్చిన భూ భారతి చట్టం రైతులకు చుట్టంగా ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇప్పటికే ఎంపిక చేసిన మండలాల్లో విజయవంతంగా అమలవుతున్న భూ భారతిని త్వరలోనే రాష్ట్రమంతటా అమలు చేస్తామన్నారు. భూ భారతి చట్టాన్ని ప్రజలకు చేరువ చేయాలని, రైతుల సమస్యలకు పరిష్కారాలను సూచించేందుకు అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. జూన్ 3వ తేదీ నుంచి 20 వరకు రాష్ట్రమంతటా మూడో దశ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామన్నారు. అన్ని జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు రెవెన్యూ సదస్సుల ప్రణాళికలు రూపొందించాలని సూచించారు.

**ముందుగానే రుతుపవనాల రాక**

గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో ఈ ఏడాది రుతుపవనాలు 15 రోజులు ముందుగా వచ్చాయని, దానికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. వానలు ముందుగా రావడం వల్ల మొత్తం ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని సీఎం భరోసా ఇచ్చారు. గత ఏడాది 42 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొంటే, ఈసారి ఇప్పటికే 64.50 లక్షల ధాన్యాన్నికొనుగోలు చేశామని చెప్పారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం సేకరణ పూర్తయిందని ముఖ్యమంత్రి వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 48 గంటల్లో రైతులకు ధాన్యం డబ్బులు చెల్లించామని, ఈ సీజన్‌లో ఇప్పటికే రూ.12,184 కోట్లు చెల్లించామన్నారు. దేశంలోనే అత్యధికంగా తెలంగాణలో ఈ ఏడాది 2.75 కోట్ల టన్నుల ధాన్యం దిగుబడి సాధించటం.. మన రైతులు సాధించిన విజయమని ముఖ్యమంత్రి కొనియాడారు. ఇందులో భాగస్వామ్యం పంచుకున్న వ్యవసాయ శాఖ, సివిల్ సప్లైస్ విభాగాలను సీఎం ప్రత్యేకంగా అభినందించారు. గత ఏడాదితో పోలిస్తే 21.50 లక్షల టన్నుల ధాన్యం ఎక్కువగా కొనుగోలు చేశామని, మరో నాలుగైదు లక్షల టన్నుల ధాన్యం రైతుల వద్ద మిగిలి ఉందన్నారు. 33 జిల్లాల్లో 21 జిల్లాల్లో ధాన్యం సేకరణ విజయవంతంగా సాగిందని, 12 జిల్లాల్లో అక్కడక్కడా ఆందోళనలు జరిగినట్టు తెలిసిందన్నారు. కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్తే ఆయా సమస్యలన్నీ అక్కడికక్కడే పరిష్కారమవుతాయని ముఖ్యమంత్రి అన్నారు.

**చిన్న చిన్న ఘటనలపై పెద్దగా ప్రచారం**

తమ ప్రభుత్వం చేసిన మంచి పనులను చెప్పుకోకపోవడం వల్లే చిన్న చిన్న సంఘటనలు పెద్దగా ప్రచారంలోకి వస్తున్నాయని, కొన్నిచోట్ల రాజకీయ ప్రేరేపిత ఆందోళనలు జరుగుతున్నాయని సీఎం రేవంత్ అన్నారు. అనారోగ్యంతో రైతు చనిపోతే ధాన్యం కొనుగోలు వల్లే అని దుష్ప్రచారం చేసిన ఘటనను ఈ సందర్భంగా ఉదహరించారు. అందుకే కలెక్టర్లు ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను దాచిపెట్టకుండా వెల్లడించాలని ఆదేశించారు. ఉద్దేశపూర్వకంగా విష ప్రచారం చేసే వారిపై కేసులు పెట్టేందుకు వెనుకాడొద్దని సూచించారు.

**నకిలీ విత్తనాలు అమ్మితే పీడీ యాక్ట్**

వానాకాలం ముందుగా వచ్చిందని, ఇప్పటికే 29 శాతం వర్షపాతం అధికంగా ఉండటంతో రాష్ట్రంలో సుభిక్ష వాతావరణం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. సీజన్ ముందుకు రావడంతో వ్యవసాయ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అన్ని జిల్లాలో విత్తనాలు, ఎరువులు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయన్నారు. స్థానిక అవసరాలను గుర్తించి రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, బఫర్ స్టాక్ సరిచూసుకోవాలన్నారు. ఎరువులు, విత్తనాలను బ్లాక్ మార్కెట్ చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. అవసరమైతే నిందితులపై పీడీ యాక్ట్ పెట్టాలని ఆదేశించారు. నకిలీ విత్తనాలపై రైతులకు అవగాహన కల్పించాలని, కలెక్టర్లు క్షేత్రస్థాయిలో పర్యటించాలన్నారు. ఎరువులు, విత్తనాల నిల్వలు, కల్తీల విత్తనాలను అరికట్టేందుకు వీలుగా జిల్లాలో పర్యవేక్షణకు ప్రత్యేకాధికారిని నియమించాలని సూచించారు.

### అకాల వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కురుస్తున్న వర్షాల కారణంగా అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. భారీ వర్షాలు పడతాయని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

హైదరాబాద్ పరిధిలో అన్ని విభాగాల అధికారులు అందుబాటులో ఉండాలని.. జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలన్నారు. గ్రేటర్ సిటీతో పాటు అన్ని జిల్లాల్లో ఎప్పటికప్పుడు వర్షాల పరిస్థితిని సమీక్షించాలని సీఎస్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇండ్లు ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలి**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతోందని ముఖ్యమంత్రి కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్లు బాధ్యతగా ఉంటూ పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల తుది జాబితాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేయాలని సూచించారు. తహసీల్దార్, ఎంపీడీవో, కార్మిక అధికారి, స్వయం సహాయక సంఘం సభ్యులతో ఈ కమిటీలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మేస్త్రీల చార్జీలు, స్టోన్ మెటల్ లాంటి ధరలను కట్టడి చేసే బాధ్యతను ఈ కమిటీ చేపడుతుందన్నారు. ఉచిత ఇసుక కూపన్లు సకాలంలో అందించాలని, లబ్ధిదారులకు ఇసుక కొరత లేకుండా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. ఇటుక, సెంట్రింగ్ యూనిట్ల తయారీకి ఇందిరా మహిళా శక్తి, రాజీవ్ యువ వికాసం ద్వారా రుణాలు అందించాలని సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈ నెల 29, 30 తేదీల్లో జిల్లాల ఇన్‌చార్జి మంత్రులు జిల్లాల్లో పర్యటించాలని ముఖ్యమంత్రి సూచించారు. ధాన్యం సేకరణ, భూ భారతి రెవెన్యూ సదస్సులు, వానాకాలం పంటల సాగు సన్నద్ధ ప్రణాళికపై కలెక్టర్లతో సమీక్ష నిర్వహించాలని చెప్పారు. జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని అన్ని జిల్లాల్లో ఘనంగా నిర్వహించాలని ఆదేశించారు. జూన్ 1 నాటికి జిల్లాల వారీగా ఈ అంశాలన్నింటితో పూర్తి నివేదికను తనకు అందించాలని మంత్రులకు, కలెక్టర్లకు ముఖ్యమంత్రి సూచించారు. అదే రోజు సెక్రెటేరియట్లో మంత్రులతో ప్రత్యేకంగా సమావేశమై వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, అమలు చేయాల్సిన ప్రణాళికపై చర్చిద్దామని చెప్పారు. ముందస్తు వానలతో సీజనల్ వ్యాధులు, జ్వరాలు వచ్చే ప్రమాదం ఉందంటూ వైద్యారోగ్య శాఖను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. పొరుగు రాష్ట్రాల్లో కొవిడ్ కేసులు కూడా నమోదవుతున్నాయని, అన్ని జిల్లాల్లోనూ సీజన్‌కు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వర రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, కలెక్టర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

---

మాట నిలబెట్టుకుంటున్న
## ప్రభుత్వం మాది

- మొదటి దశలో లక్ష లోపు యూనిట్స్‌కు 'రాజీవ్ యువ వికాసం'
- పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క





**చట్టం, హైదరాబాద్ :** రాజీవ్ యువ వికాసం ద్వారా జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందచేయనున్నట్టు పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడించారు. రూ.లక్షలోపు యూనిట్లకు మొదటి దశలో ప్రొసీడింగ్స్ ఇస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం తమదని చెప్పారు. లబ్ధిదారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సం రోజు (జూన్ 2)న మంజూరు పత్రాలు అందజేస్తామని సీతక్క తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తూనే స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిరుద్యోగుల పాలిట రాజీవ్ యువ వికాసం వరంగా నిలుస్తుందని, దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగులంతా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. రాజీవ్ యువ వికాసం బడుగు, బలహీన వర్గాలు, పేదయువత జీవితాల్లో వెలుగులు నింపుతుందని సీతక్క ఆశాభావం వ్యక్తం చేశారు.

---

ఛత్తీస్‌గఢ్‌లో జరిగింది
## బూటకపు ఎన్‌కౌంటర్

- అందుకే నక్సలైట్ల మృతదేహాలు కుటుంబాలకు ఇవ్వట్లే
- సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలి
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని




**చట్టం, హనుమకొండ:** ఛత్తీస్‌గఢ్‌లో జరిగింది బూటకపు ఎన్‌కౌంటర్ అని, కాబట్టే నక్సలైట్ల మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆరోపించారు. ఆ పార్టీ హనుమకొండ జిల్లా మహాసభల సందర్భంగా రెండో రోజు జరిగిన ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడారు. ఇటీవల జరిగిన ఎన్‌కౌంటర్లను సుప్రీంకోర్టు సుమోటోగా తీసుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్'పై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు. దేశ పౌరులను చంపిన టెర్రరిస్టులను పట్టుకోవడంలో కేంద్రం విఫలమైందని, ఇక్కడి వాళ్లయిన మావోయిస్టులను చంపి ప్రధాని మోడీ సంబురాలు చేసుకుంటున్నారని విమర్శించారు. ఉగ్రదాడుల నేపథ్యంలో పాకిస్తాన్‌తో చర్చలకు సిద్ధపడిన కేంద్రం.. ప్రజల కోసం పోరాడుతున్న మావోయిస్టులతో ఎందుకు చర్చలు జరపడం లేదని ఈ సందర్భంగా కూనంనేని ప్రశ్నించారు. మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశంలో అన్ని ఎర్ర జెండా పార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో బీజేపీతో జత కట్టేందుకు బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని, అది కేసీఆర్‌కు కవిత లేఖతో స్పష్టమైందన్నారు. సీపీఐ ఆవిర్భవించి ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి వందేళ్లు కావొస్తోందని, వందేళ్ల ముగింపు బహిరంగ సభను ఖమ్మంలో 5 లక్షల మందితో నిర్వహిస్తామని కూనంనేని తెలిపారు.

---

# యుద్ధ వ్యూహంగా ఉగ్రవాదం

- ఇది పాక్ కావాలని చేస్తున్నదే
- ఈసారి దాడికి దిగితే సరైన రీతిలో బదులిస్తాం
- ఉగ్రవాదులకు పాకిస్తాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేసింది
- గుజరాత్ పర్యటనలో ప్రధాని నరేంద్ర మోడీ



**చట్టం, గాంధీనగర్:** 'ఉగ్రవాదం పరోక్ష యుద్ధం కాదు.. ఇది పాకిస్తాన్‌కు యుద్ధ వ్యూహంగా మారింది. దీంతో దాయాది మనపై కయ్యానికి కాలు దువ్వుతోంది' అని ప్రధాని మోడీ ఆరోపించారు. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో మంగళవారం జరిగిన గుజరాత్ అర్బన్ గ్రోత్ స్టోరీ 20వ సంబరాల్లో ప్రధాని మోడీ పాల్గొని మాట్లాడారు. సీమాంతర ఉగ్రవాదాన్ని ఉద్దేశిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'మే 6వ తేదీ తర్వాత జరిగిన ఆపరేషన్‌లో మృతి చెందిన వారికి పాకిస్తాన్ ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు చేపట్టింది. దీన్ని ప్రాక్సీ వార్‌గా గుర్తించలేం. ఉగ్రవాదుల మృతదేహాలపై పాకిస్థాన్ జాతీయ జెండాలను పరిచింది. వాళ్లకు పాక్ మిలిటరీ కూడా సెల్యూట్ చేసింది' అని చెప్పారు. దీని ద్వారా ఉగ్రవాద చర్యలను పరోక్ష యుద్ధంగా పరిగణించరాదని, ఇది కావాలని చేస్తున్న యుద్ధ వ్యూహంగానే భావించాల్సి వస్తుందన్నారు. ఒకవేళ వాళ్లు యుద్ధానికి దిగితే, అప్పుడు మన సమాధానం కూడా ఆ రేంజ్‌లోనే ఉంటుందని మోడీ హెచ్చరించారు. 'మన శరీరం ఎంత ధారుఢ్యంగా ఉన్నా.. చిన్న ముల్లు గుచ్చినా నొప్పి ఉంటుంది. మనకు నొప్పిని కలిగిస్తున్న ఉగ్రవాదం అనే ఆ ముల్లును శాశ్వతంగా పీకేస్తాం' అని ప్రధాని తెలిపారు.

**సింధూ జలాల ఒప్పందంలో లోపాలు**

సింధూ నదీ జలాల విషయంలో కుదిరిన ఒప్పందంలోనూ చాలా లోపాలు ఉన్నాయని, సరైన రీతిలో ఆ నదీ జలాల పంపకంపై చర్చలు జరగలేదని చెప్పారు. కశ్మీర్‌లో ఉన్న డ్యామ్‌ల నుంచి ఇసుకను తీసివేసేందుకు కూడా అనుమతులు లేని విధంగా ఈ ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆరోపించారు. సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేసి, మన డ్యాముల్లో నీటి సామర్థ్యాన్ని పెంచుతుంటే, పాకిస్తానీలు ఆగ్రహానికి గురవుతున్నారని తెలిపారు.

**వాళ్లను అప్పుడే ఖతం చేయాల్సింది**

1947 నాటి భారత విభజన గురించి మోడీ సభలో ప్రస్తావించారు. '1947లో భారత్ రెండు ముక్కలైంది. అదేరోజు రాత్రి కశ్మీర్‌లో తొలిసారి ఉగ్రదాడి జరిగింది. సాయుధ మూకల సాయంతో కశ్మీర్‌లోని కొంత భాగాన్ని పాక్ ఆక్రమించుకుంది. ఆ రోజున ఉగ్రవాదులను ఏరివేసి, ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి స్వాధీనం చేసుకోవాలన్న సర్దార్ వల్లభాయ్ పటేల్ సలహా విని ఉంటే భారత్‌లో ఉగ్రదాడుల పరంపర కనిపించేది కాదు. కానీ అప్పటి ప్రభుత్వ పెద్దలు ఆ మాట వినలేదు. అప్పటి నుంచి పర్యాటకులు, యాత్రికులు, పౌరుల లక్ష్యంగా ఉగ్రదాడులు జరుగుతూనే ఉన్నాయి. పహల్గాంలో జరిగింది కూడా అందుకు ఉదాహరణ' అని మోడీ వెల్లడించారు.

**ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేశాం**

2014లో బీజేపీ అధికారంలోకి వచ్చిన సమయంలో భారత్ 11వ అతిపెద్ద ఆర్థిక దేశంగా ఉండేదని మోడీ పేర్కొన్నారు. కానీ ఇప్పుడు మన దేశం నాలుగో అతి పెద్ద ఆర్థిక దేశంగా మారిందన్నారు. ఆర్థిక వ్యవస్థల్లో బ్రిటన్‌ను దాటేసినప్పుడు సంతోషంగా ఫీలయ్యామని, ఎందుకంటే ఆ దేశం మనల్ని పాలించిందన్నారు. ఎప్పుడు 3వ స్థానానికి వెళ్లాలన్న ఒత్తిడి ఇప్పుడు దేశంపై ఉందన్నారు. పొరుగు వాళ్లు కూడా సంతోషంగా ఉండాలన్న భావన ఉందని, కానీ మన సామర్థ్యాన్ని సవాల్ చేస్తే, అప్పుడు భారత్ హీరోలకు నిలయంగా మారుతుందని ప్రధాని మోడీ తెలిపారు.

---

# సింగరేణి జాగృతి ఆవిర్భావం

- యువతకు ప్రాధాన్యం.. కార్మికుల సంక్షేమమే లక్ష్యం
- టీబీజీకేఎస్‌తో కలిసి పనిచేస్తాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత
- 11 ఏరియాలకు కోఆర్డినేటర్ల నియామకం

**చట్టం, హైదరాబాద్:** కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా, సంస్థను కాపాడటమే ధ్యేయంగా సింగరేణి జాగృతి ఏర్పాటైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. మంగళవారం తన నివాసంలో ఏర్పాటు చేసిన సింగరేణి జాగృతి ఆవిర్భావ సమావేశంలో ఆమె మాట్లాడారు. సింగరేణిలోని 11 ఏరియాల కార్మికులు సమావేశంలో పాల్గొన్నారు. టీబీజీకేఎస్‌తో సమన్వయంతో సింగరేణి జాగృతి పని చేస్తుందని ఈ సందర్భంగా కవిత తెలిపారు. కార్మికులు ఎదుర్కొంటున్న విద్య, వైద్యం సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతితో సింగరేణి సంస్థను అంతం చేసేందుకు కుట్రలకు పాల్పడుతోందని కవిత ఆరోపించారు. సంస్థలో 40 వేల మందికిపైగా కార్మికులు పని చేస్తుంటే, వారిలో సగానికిపైగా యువకులే ఉన్నారని తెలిపారు. ఈ సందర్భంగా 11 ఏరియాలకు సింగరేణి జాగృతి కోఆర్డినేటర్లను నియమిస్తున్నామని కవిత ప్రకటించారు. సింగరేణి స్కూళ్లను పునరుద్ధరించిన సీబీఎస్ఈ సిలబస్‌లో విద్యాబోధన చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక కాలనీల్లో మెరుగైన వసతులు కల్పించాలని, తాగునీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలన్నారు.

**కూలిపోయే దశలో కార్మికుల ఇళ్లు**

1970లో నిర్మించిన క్వార్టర్స్ కూలిపోయే దశలో ఉన్నాయని, అన్ని రీజియన్లలో కార్మికుల కోసం కొత్త క్వార్టర్స్ నిర్మించాలని ప్రభుత్వాన్ని కవిత డిమాండ్ చేశారు. ఓపెన్ కాస్టుల్లో ఎస్‌డీఎల్ వెహికిల్స్‌ని సింగరేణి కార్మికులతోనే నడిపించాల్సి ఉండగా, వాటికి ప్రైవేటు వాళ్లతో కొనసాగిచడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఇది ఓపెన్ కాస్టుల నుంచి కార్మికులను తొలగించే కుట్ర అని ఆరోపించారు. సింగరేణి సంస్థ ద్వారా సమకూరుతున్న డీఎంఎఫ్‌టీ నిధులను కార్మికులకు మెరుగైన వసతులు కల్పించడానికి వినియోగించుకుండా సీఎం, డిప్యూటీ సీఎంల నియోజకవర్గాలకు తరలించుకుపోతున్నారని కవిత ఆరోపించారు.

**కేసీఆర్ నాయకత్వంలో పోరాటం**

కేసీఆర్ నాయకత్వంలో సింగరేణిలోని డిపెండెంట్ ఉద్యోగాలను పునరుద్ధరించి, సంస్థను రక్షించుకున్నామని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. జైపూర్ పవర్ ప్లాంట్ సెకండ్ ఫేజ్ పనులను బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.5 వేల కోట్లతో ప్రతిపాదిస్తే, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏడాదిలోపే రూ.9 వేల కోట్లకు పెంచిందని గుర్తుచేశారు.



---



# రాజీవ్ యువ వికాసం శాంక్షన్ లెటర్లు రెడీ

- జూన్ 2న అన్ని నియోజకవర్గాల్లో పంపిణీ
- రూ.8 వేల కోట్ల నిధులతో పథకం
- 5 లక్షల మందికి స్వయం ఉపాధి
- హై లెవెల్ కమిటీ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి

**చట్టం, హైదరాబాద్:** రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం (జూన్ 2) రోజున రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఈమేరకు మంగళవారం సెక్రటేరియట్లో రాజీవ్ యువ వికాసం పథకం అమలును డిప్యూటీ సీఎం సమీక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కేబినెట్ ప్రతిష్టాత్మకంగా భావించి రాజీవ్ యువ వికాసం పథకాన్ని తీసుకొచ్చిందని ఈ సందర్భంగా భట్టి తెలిపారు. జూన్ 2వ తేదీ నుంచి 9 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పథకం లబ్ధిదారులకు శాంక్షన్ లెటర్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఆపై జూన్ 10 నుంచి 15 వరకు జిల్లా, నియోజకవర్గ స్థాయిలో ఒకేసారి రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు చేపట్టాలని, జూన్ 15 తర్వాత గ్రౌండింగ్ కార్యక్రమం చేపట్టాలన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు పథకం ప్రారంభించి, గాంధీ జయంతి (అక్టోబర్ 2) నాటికి పూర్తి చేయడంతో పాటు 5 లక్షల మందికి స్వయం ఉపాధి కల్పించాలని ఆదేశించారు. ప్రతి నెలా ఈ కార్యక్రమం చేపట్టి దశలవారీగా పూర్తి చేయాలని, జిల్లా ఇన్చార్జి మంత్రులు, కలెక్టర్లతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు.


**గిగ్ వర్కర్లకు యువ వికాసం**

పట్టణ ప్రాంతాల్లోని యువత గిగ్ వర్కర్లుగా ఉపాధి పొందేందుకు బైక్లు కొనేందుకు అవకాశం ఇవ్వాలని కోరుతున్నారని, వారికి రాజీవ్ యువ వికాసంలో అవకాశం కల్పించేలా చూడాలని అధికారులను డిప్యూటీ సీఎం ఆదేశించారు. 'సంక్షేమ శాఖల కార్పొరేషన్ చైర్మన్లకు రాజీవ్ వికాసం కింద అవకాశం కల్పించాలంటూ యువత దరఖాస్తులు చేసుకున్నారు. ఆ దరఖాస్తులను పరిశీలించి సంబంధిత కలెక్టర్లకు వెంటనే పంపేలా చర్యలు చేపట్టాలి' అని అధికారులకు సూచించారు. గత పదేళ్లలో సంక్షేమ శాఖలు, రాష్ట్ర యువత నిర్లక్ష్యానికి గురయ్యారని డిప్యూటీ సీఎం అన్నారు. గత పదేళ్ల కాలంలో సంక్షేమ శాఖల ద్వారా ఆయా వర్గాలకు అందిన మొత్తాన్ని.. కేవలం ఒక్క ఏడాదిలో రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా యువతకు ప్రజా ప్రభుత్వం అందిస్తుందన్నారు. దేశ చరిత్రలోనే ఇది ఒక రికార్డు అని, ఏ రాష్ట్రంలోనూ ఏడాదిలో స్వయం ఉపాధి కోసం రూ.8 వేల కోట్లు ఖర్చు చేయలేదని భట్టి తెలిపారు. పథకం విజయవంతం కోసం వారం క్రితమే ఎస్ఎల్బీసీ సమావేశం నిర్వహించామని, ఆపై సంక్షేమ శాఖ అధికారులు బ్యాంకర్లతో తరచూ చర్చించారని తెలిపారు. హై లెవెల్ కమిటీ సమావేశంలో సీఎస్ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఎస్సీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయాదేవి, మైనారిటీ సంక్షేమ శాఖ కమిషనర్ యాస్మిన్ భాషా, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రెటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
నిజామాబాద్
బుధవారం
28.05.2025


# ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలుపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమీక్ష




**చట్టం మెదక్ ప్రతినిధి :** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలు లో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ తో కలిసి మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ వీడియో కాన్ఫరెన్ పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు. వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళికలలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సులు అన్ని మండలలలో నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్దిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని, వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్దిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు. జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని అన్నారు. జిల్లాలో ముందస్తు సాగు జరిగేలా రైతులను ప్రోత్సహించాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు.

యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారం లో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు. భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.

ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ, రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి అదనపు కలెక్టర్ నగేష్, డిఆర్ఓ భుజంగరావు, ఆర్డీవో రమాదేవి, నర్సాపూర్ ఆర్డీవో మహిపాల్ రెడ్డి, డి ఎం సివిల్ సప్లై సురేష్ రెడ్డి, అగ్రికల్చర్, రెవెన్యూ ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆపన్నహస్తం



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** కోహెడ మండలం శనిగరం గ్రామానికి చెందిన ఆర్యవైశ్యుడు పడమటింటి లక్ష్మి నర్సయ్య చాలా పేదవారు వారికి ఆర్థిక స్థోమత లేక అన్ని రాకలుగా ఇబ్బంది పడుతున్నారు ఇల్లు సైతం లేక కిరాయి ఇంటిలో ఉంటున్నారు కోహెడ మండల సంఘం కోరిక మేరకు వారికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ పక్షాన వారి గ్రామంలో ఇల్లు కట్టుకోవడనికి స్థలం కొన్న యెడల ఆ స్థలం కోసం ఆర్థిక సహకారం అందిస్తామని గతంలో కోహెడ ఆర్యవైశ్య మహాసభ మండల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో హామీ ఇచ్చారు. మనం ఇచ్చిన హామీ మేరకు జిల్లా ఆర్యవైశ్య మహాసభ, యువజన, సేవాదళ్, మహిళా విభాగాల సహకారముతో 60 గజాల స్థలం కొనుగోలు చేయడమైనది. దానికి సంబంధించి 61,00000 అరువది ఒక వేలు రూపాయలు కోహెడ వేంకటేశ్వర గార్డెన్ లో లక్ష్మి నర్సయ్య గారికి అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి గంప శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు అయిత రత్నాకర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తణుకు ఆంజనేయులు మాట్లాడుతూ జిల్లాలోని నిరుపేద ఆర్యవైశ్య కుటుంబాలకు సంబంధించిన వారు చదువుకోవడానికి, స్వయం ఉపాధి పొందుటకు, సహకారం అందించడానికి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేస్తూ గతంలో కూడా పేద ఆర్యవైశ్యుల వైద్యానికి, విద్యకు, స్వయం ఉపాధికి, పెళ్లిళ్లకు ఇతర సేవా కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందజేసి జిల్లా ఆర్యవైశ్య మహాసభ సేవలందిస్తూ ఆర్యవైశ్యులకు వెన్నంటి ఉండి ముందుకు సాగుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి డా. మాంకాల నవీన్ కుమార్ అదనపు ప్రధాన కార్యదర్శి గంప కృష్ణమూర్తి జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగం అధ్యక్షురాలు పబ్బా మాధవి అదనపు ప్రధాన కార్యదర్శి మరియాల వాణి, కోహెడ మండల అధ్యక్షులు కాపర్తి శ్రీనివాస్ కోహెడ జిల్లా, మండల నాయకులు నీరుమళ్ళ రవీందర్, నీల రవీందర్, గౌరిశెట్టి సత్యనారాయణ, పబ్బ అశోక్, లక్ష్మీనారాయణ, కరుణాకర్, మహాసభ సభ్యులు తదితరుల పాల్గొన్నారు.

## మే 30న ఉపాధి హామీ చట్ట రక్షణ కోసం కలెక్టరేట్ ముట్టడి



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని, దాన్ని తిప్పికొట్టేందుకు ప్రజలు ఐక్యంగా పోరాడాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు, షాద్‌నగర్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీను నాయక్ పిలుపునిచ్చారు.ఈనెల 30న కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా పేదలు, కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ఆందోళనను విజయవంతం చేయాలని కోరారు. సోమవారం ఫరూక్‌నగర్ మండలం బూర్గుల గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ముట్టడికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ డిమాండ్లను నెరవేర్చాలి వేతన బకాయిలు వెంటనే చెల్లించాలి,రోజుకూలి రూ.600గా నిర్ణయించాలి,కనీస పని దినాలు 200 కల్పించాలి,పల్లెలో ఉపాధిపని ఏర్పాటుచేయాలి,వారం వారం వేతనాలు చెల్లించాలి,పేస్‌స్లిప్‌లు, తాగునీరు, మెడికల్ కిట్లు, పనిముట్లు ప్రభుత్వం ఏర్పాటు చేయాలి,పని ప్రదేశంలో ప్రమాదానికి రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా కల్పించాలి,వేసవి భత్యం ఇవ్వాలి, కొత్తవారికి జాబ్ కార్డులు మంజూరు చేయాలి,సీనియర్ మెట్లు ఫీల్డ్ అసిస్టెంట్లుగా గుర్తించి, వారికి శాశ్వత నియామకంతో పాటు జీతాలు పెంచి ఆరోగ్య భద్రత కల్పించాలి. ఈ కార్యక్రమంలో మండల నాయకులు నర్సింలు, స్వరూప, నర్సమ్మ, యాదమ్మ, రాములమ్మ, స్వాతి, సత్తెమ్మ, జ్యోతి, బాలమణి, పుష్పమ్మ, రామలింగం, ఇందిరమ్మ, యాదయ్య, జంగయ్య, లక్ష్మమ్మ, భారతమ్మ, పద్మమ్మ, బి చంద్రయ్య, బి జంగయ్య, జి అంజయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుపై చెత్త వేయవద్దన్నందుకు పారిశుద్ధ్య కార్మికులపై దాడి



**చట్టం, రామంతాపూర్:** హైదరాబాద్ హబ్సిగూడ డివిజన్ రాంరెడ్డి నగర్‌లో ఓ వ్యక్తి రెచ్చిపోయాడు. రోడ్డుపై చెత్త వేయవద్దు అని అన్నందుకు పారిశుద్ధ్య కార్మికులు, సూపర్‌వైజర్‌పై దాడి చేశారు. దీనిపై పారిశుద్ధ్య కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాంరెడ్డినగర్‌లో మంగళవారం ఉదయం పారిశుద్ధ్య కార్మికులు రోడ్లు ఊడుస్తున్నారు. ఆ సమయంలో ఓ వ్యక్తి బకెట్‌తో చెత్తను తెచ్చి రోడ్డుపై పోసేందుకు చూశాడు. ఇది గమనించిన జీహెచ్‌ఎంసీ సూపర్‌వైజర్ శ్రీనివాస్ చెత్త వేయవద్దని కోరారు. దీంతో కోపోద్రిక్తుడైన సదరు వ్యక్తి.. అక్కడే చెత్తను పారబోసి మున్సిపల్ సూపర్‌వైజర్ శ్రీనివాస్, కార్మికులు సుజాత, జానకి, దేవిని దుర్భాషలాడి, దాడి చేశాడు. దీంతో ఆగ్రహం వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు.. సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్ మండిపడ్డారు. పారిశుద్ధ్య కార్మికులపై దాడి చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## శవాలను చూసి అంత భయపడ్డారా ?

- **బంధువులకు ఇవ్వకుండా కాల్చి దహనం చేయడం హేయమైన చర్య.**
- **మాస్ లైన్ జిల్లా కార్యదర్శి వి.ప్రభాకర్.**

**చట్టం ఆర్మూర్:** మృత దేహాలను చూసి బయపడిన మోడీ, అమిద్ షా, బిజెపి ప్రభుత్వం కనీసం శవాలను బంధువులు అడిగిన ఇవ్వకుండా కాల్చి వేయడం అప్రజాస్వామిక హేయమైన చర్యకు పాల్పడ్డారని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నిజామాబాదు రూరల్ కామారెడ్డి జిల్లా కార్యదర్శి వి ప్రభాకర్ దుయ్యాబట్టారు. మంగళవారం రోజు ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని మాస్ లైన్ పార్టీ కార్యలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు, ఇతర తెలుగు రాష్ట్రల నేతలు మే 21 నాడు జరిగిన ఎన్ కౌంటర్లో మృతి చెంది ఆరు రోజులైనా బంధువులకు వారి మృత దేహాలను అప్పగించక పోవడం కేంద్ర, రాష్ట్ర బీజేపీ, ఏపీ కూటమి ప్రభుత్వ ఫాసిస్టు దుర్మార్గానికి నిదర్శనమన్నారు. బీజేపీ, టీడీపీ సర్కార్లు చచ్చిన శవాలకు కూడా బయ పడ్డాయని అన్నారు. అంత్యక్రియలు గౌరవప్రదంగా జరుపుకోవడానికి కూడా అవకాశం ఇవ్వక పోవడం చూసి సమాజం బిజెపి ప్రభుత్వనికి రాజ్యాంగం పట్ల ప్రజా స్వామ్యం పట్ల ఎంత చిత్త శుద్ధి ఉన్నదో మరోసారి తేట తెల్లం అయ్యిందని ఏద్దేవా చేశారు. బందు మిత్రులను నిర్బంధం, బెదిరింపులకు పాల్పడుతున్నారని అన్నారు. తెలుగు రాష్ట్రలకు చెందిన వారి మృత దేహాలను అప్పగించడానికి ఆనవాళ్లు, సాక్ష్యాలను కనిపించకుండా చేసే కుట్ర చేసారని ఆరోపించారు. ప్రభుత్వాల, పోలిసుల ఈ దుర్మార్గ వైఖరి చూస్తే పట్టుకువచ్చి కాల్చి చంపినట్లు వచ్చే వార్తలను విశ్వాసించేలా ఉందని ఆరోపించారు. మధ్య భారతంలో నరమేధం సృష్టిస్తున్నారని, సరిహద్దులలో చేసే యుద్ధం దండకారణ్యంలో చేస్తున్నారని, బీజేపీ, ఆర్ఎస్ఎస్ రాజ్యము ఫాసిస్టు విధానంలో భాగంగానే ఇది జరుగుతున్నదని అన్నారు. అక్కడ దొరికే 29 రకాల విలువైన ఖనిజాలా కోసం కార్పొరేట్ కంపెనీల లాభాల దాహం కోసం ఈ నరమేధం చేస్తూ, రక్త పిపాసులుగా మారారని ఆరోపించారు. ఇప్పటికైనా నరమేధం ఆపి, శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని, నరమేధం ఆపాలని, ఎన్కౌంటర్ పై, ఆదివాసుల మరణాలపై న్యాయవిచారణ జరపాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ ఎం.ఎల్ మాస్ లైన్ రాష్ట్ర నాయకుడు పి.రామకృష్ణ, డివిజన్ కార్యదర్శి బి.దేవరం, జిల్లా నాయకులు ఎం.ముత్తెన్న, ఎస్.సురేష్, కె రాజేశ్వర్, జి కిషన్, సత్తెక్క, బి.కిషన్, పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు ఎం నరేందర్, ఏఐపీకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షలు బి కిషోర్, టియుసిఐ నాయకులు అరవింద్, నిఖిల్, కట్ట రాములు, తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించిన ప్రోసీడింగ్ అందజేత



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని 24వ వార్డులో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించిన ప్రోసీడింగ్ కాపీని పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు మట్టెల శ్రావణ్ కుమార్, మున్సిపల్ అధికారులు లబ్ధిదారులకు అందించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్కి, ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఆర్మూర్ ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గంకు సన్మానం




**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి పార్టీ జిల్లా నాయకులు కలిగోట్ గంగాధర్, పోల్కం వేణు, ముత్తెన్నలు, ఆర్మూర్ ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు చౌల్ సందీప్, కార్యదర్శి దేశెట్టి సునీల్ కుమార్, కోశాధికారి అబ్దుల్ అజీమ్, ఉపాధ్యక్షులు జానా రమేష్, ఈసీ మెంబర్ రాచర్ల వార్ చేతన్, లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాసే జర్నలిస్టులు, వారు చేసే సేవలు అభినందినియమన్నారు. జర్నలిస్టుల వృత్తి కత్తి మీద సాము లాంటిదని, అయినా జర్నలిస్టులు దేనికి తలవంచకుండా తమ వృత్తిని నిర్వహిస్తారని పేర్కొన్నారు. అధ్యక్షుడు చౌల్ సందీప్ మాట్లాడుతూ, అందరి సహాయ సహకారంతో ముందుకెళ్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రాకేష్ తదితరులు ఉన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా అమ్మ నగర్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** అమ్మ నగర్ అసాంఘిక కార్యక్రమాలు పడ్డాక మారిందని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ ని మున్సిపల్ ఆఫీసులో, రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డిని ఆయన క్యాంపు ఆఫీసులో అమ్మ నగర్ కాలనీ వాసులు కలిసి అమ్మ నగర్ నగర్ లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ అమ్మ నగర్ లో దాదాపు వారం రోజులుగా వీది దీపాలు వెలగక అంధకారం నెలకొందని దీంతో రాత్రులలో తిరగాలంటే పాములు, తేళ్ల భయం తో కాలనీ వాసులు అల్లాడుతున్నారని, అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందని, రోడ్లు గుంతలు పడి వాహన ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఎమ్మెల్యే భూపతి రెడ్డి మరియు మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సమస్య పరిష్కారం కు అధికారులకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ నగర్ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు రెంజర్ల నరేష్, బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి స్వామి యాదవ్, అమ్మ నగర్ గృహ వాసుల సంఘం అధ్యక్షులు యెండల కిషన్, ప్రధాన కార్యదర్షి బొబ్బిలి కిషన్, ఉపాధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, కోశాధికారి యెండల మహేందర్, దగ్గుల మధుసూదన్, బత్తుల ప్రవీణ్ కుమార్, కత్రోజి రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఛాలెంజ్ విసిరిన సిఐ



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆర్మూర్ స్టేషన్ హౌజ్ ఆఫీసర్, సిఐ పి.సత్యనారాయణ గౌడ్, జాతీయ అవార్డు గ్రహీత సామజిక సేవకులు పట్వారీ తులసి, సిబ్బంది మొక్కలు నాటి గ్రీన్ ఛాలెంజ్ విసిరారు. ఈ సందర్భంగా సీఐ సత్యనారాయణ గౌడ్, మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు ప్రకృతి పచ్చదనానికి తోడ్పడాలని ఆకాంక్షించారు. పట్వారి తులసి సేవలు సమాజ శ్రేయస్సుకు, ఆదర్శం అని అన్నారు.

## భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సూచించారు. భారత వాతావరణ శాఖ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం రానున్న నాలుగు రోజులు ఉత్తర తెలంగాణా జిల్లాలలో ముఖ్యంగా నిర్మల్ జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు నదులు, వాగులు, వంకల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. విద్యుత్ తీగలు తెగినట్లయితే లేదా ఇతర ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినపుడు వెంటనే సంబంధిత విద్యుత్ శాఖకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. అత్యవసర అవసరాల కోసం జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 63056 46600 ను సంప్రదించాలని, రైతులు తమ పంటలను సురక్షితంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వర్షాలు అధికంగా కురిసే ప్రాంతాల్లో రెవెన్యూ, పోలీస్, మునిసిపల్, పంచాయతీ, వ్యవసాయ శాఖల అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

## విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూస్తాం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో మంగళవారం సిజిఆర్ఎఫ్ ఆధ్వర్యంలో రైతులు, డొమెస్టిక్ కన్స్యూమర్స్ విద్యుత్ సమలపై సమస్యల పైన జరిగిన కార్యక్రమంలో మంగళవారం బాసర గ్రామానికి చెందిన రైతులు అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఇటీవల బాసర మండల కేంద్రంతో పాటు ముధోల్ నిర్మల్ జిల్లాలో అక్కడక్కడ విద్యుత్ అంతరం బాగానే జరిగిందని జిల్లా విద్యుత్ శాఖ అధికారి సుదర్శన్ తెలిపారు. ఇకనుండి తమతమ గ్రామాల్లో మండల లోని విద్యుత్ స్తంభాలు తీగలపై చెట్లు కొమ్మలు తగిలి ఉంటే వాటిని వెంటనే విద్యుత్ అధికారులతో పాటు గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో తొలగించాలని అప్పుడే విద్యుత్ అంతరం కలగకుండా ఉంటుందని అందరూ విద్యుత్ శాఖ అధికారులకు సహకరించి మీ యొక్క సమస్యలను నివృత్తి చేసుకోవడానికి ఎల్లప్పుడూ నేను ఉంటాను అంటూ వారు రైతులకు భరోసా ఇచ్చారు. 24 గంటలు విద్యుత్తు ఉండటానికి కృషి చేస్తామని పైనుండి ఒకవేళ విద్యుత్ అంతరాయం కలుగుతే అప్పుడు మేము ఏమి చేయలేమని తెలిపారు. 33 కెవి విద్యుత్ కేంద్రాల వద్ద అక్కడక్కడ ఏమైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకువచ్చే బాధ్యత మీ పైన ఎంతైనా ఉందని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా బాసరలో చాలా రోజుల నుండి హెల్పర్లు లేకపోవడంతో విద్యుత్ సమస్యలు చాలా ఉన్నాయి వెంటనే ఇద్దరు హెల్పర్లను ఏర్పాటు చేయాలని బాసర గ్రామస్తులు కోరారు. మీ సమస్య రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తామని అధికారులు చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి సుదర్శన్, బాసర ఇంచార్జ్ ఏడి ప్రదీప్, ఏఈ శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులతో పాటు గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు, వివిధ గ్రామాల ప్రజలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ని లిసిన బిస్మాట్



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థలను ఫీజుల నియంత్రణ మరియు విద్యా హక్కు చట్టం అమలుపై 25 శాతం రిజర్వేషన్లు అంశాలపై స్పష్టత ఇవ్వాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ (బిస్మాట్ )రాష్ట్ర కార్యవర్గం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ విషయంపై ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ మంత్రివర్గ ఉప సంఘం తీసుకునే కార్యాచరణలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అభిప్రాయాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు. అలాగే తెలంగాణ రాష్ట్ర విద్యా వ్యవస్థకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని బిస్మార్ట్ రాష్ట్ర కార్యవర్గానికి సూచించారు. అనంతరం బిస్మాట్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపతి శేఖర్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి విద్యావ్యవస్థకు కట్టుబడి పని చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు విక్రమార్క కి విన్నవించారు. ఈ కార్యక్రమంలో బి స్మార్ట్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి. జలందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మహమ్మద్ షఫీ దయాకర్ రెడ్డి, ఈ స్మార్ట్ రాష్ట్ర ప్రతినిధులు జి.నారాయణ రెడ్డి భరత్ కుమార్ మీనేంద్రరావు, దయాకర్ రెడ్డి, సింహరెడ్డి, యోగెశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో కలెక్టర్ లు కీలక పాత్ర పోషించాలి

**చట్టం పెద్దపల్లి:** ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాల అమలులో జిల్లా కలెక్టర్లు కీలకపాత్ర పోషించాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, భూ భారతి, ధాన్యం కొనుగోలు, వ్యవసాయ శాఖ వంటి పలు అంశాల పై సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామ కృష్ణా రావు హైదరాబాద్ లోని ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.... గతం కంటే దాదాపు 22 లక్షల మెట్రిక్ టన్నులు అధికంగా ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ తక్కువ సమయంలో కొనుగోలు పూర్తి చేయడానికి ముఖ్యమంత్రి అభినందించారు. 90 శాతం పైగా రైతులు ధాన్యాన్ని విక్రయించి సంతోషంగా ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్రానికి రుతు పవనాలు ముందుగా వచ్చిన కారణంగా కల్లాల వద్ద ధాన్యం తడిసిపోవడంతో కొంత మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రజా ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన ధాన్యానికి రైతులకు 48 గంటల్లో చెల్లింపులు పూర్తి చేశామని అన్నారు. 10 లక్షల 50 వేల మంది రైతుల దగ్గర్నుంచి 64 లక్షల మెట్రిక్ టన్నుల పైగా మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేశామని, ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం మెరుగ్గా పనిచేస్తున్నప్పటికీ అసత్య ప్రచారాలు బలంగా జరుగుతున్నాయని, వీటిని తిప్పికొట్టాల్సిన అవసరం మనందరి పై ఉందని అన్నారు. జిల్లాలో వచ్చే వ్యతిరేక వార్తలలో సత్యాలను ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్ల పై ఉందని అన్నారు. గత 3 సంవత్సరాల ధాన్యం కొనుగోలు వివరాల తో కలెక్టర్ రెగ్యులర్ గా సర్క్యులేట్ చేయాలని సీఎం ఆదేశించారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులను కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడైనా రైతులకు అన్యాయం చేయాలని మిల్లర్లు చూస్తే వెంటనే యాక్షన్ తీసుకోవాలని సీఎం సూచించారు. అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 10 వేల పరిహారం అందించేందుకు నివేదిక తయారు చేసి ప్రతిపాదనలు పంపాలని ముఖ్యమంత్రి తెలిపారు.వర్షాలు ముందుగా రావడం వల్ల వ్యవసాయ శాఖ తన ప్రణాళికలలో మార్పులు చేసుకోవాలని, రైతులకు అవసరమైన విత్తనాలు, యూరియా అందుబాటులో ఉండాలని అన్నారు. విత్తనాల, ఎరువులు అక్రమ స్టాక్ ఉంటే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలి విత్తనాల అమ్మే వారి పై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అన్నారు.భూ భారతి చట్టం ముందస్తుగా 4 పైలెట్ మండలాలను ఎంపిక చేసుకున్నామని, అనంతరం ప్రతి జిల్లాలో ఒక మండలానికి పైలట్ గా ఎంపిక చేసుకొని రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, ప్రజల నుండి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని సీఎం తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వ్యవస్థ ప్రజలను భూతం లా పీడించిందని, భూ భారతి చట్టం పేదలకు చుట్టంలా పని చేస్తుందని సీఎం తెలిపారు. పైలెట్ మండలాలో వచ్చిన అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మిగిలిన ప్రాంతాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. జూన్ 2 నుంచి జూన్ 20 వరకు 3వ విడత భూ భారతి రెవెన్యూ సదస్సుల నిర్వహించాలని, దీనికి కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. రెవెన్యూ సదస్సులలో ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరించడంతో పాటు భూ భారతి చట్టం పై అవగాహన కల్పించాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో ప్రభుత్వ పనితీరు కనిపిస్తుందని సీఎం అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్ లు పూర్తి స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు పర్యవేక్షించాలని అన్నారు. మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలను కలెక్టర్లు నియమించాలని, మేస్త్రీ చార్జిలు, నిర్మాణ పరికరాల ధరల నియంత్రణ ఉండాలని, అడ్డుగోడలు ధరలతో పేదలను మోసం చేయకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం లబ్ధిదారులకు టోకెన్ జారీ చేసి ఉచితంగా ఇసుక సరఫరా చేయాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణాను ఎట్టి పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రోత్సహించే ఆస్కారం లేదని, ఇందిరమ్మ ఇండ్ల పేరిట ఇసుక దోపిడీ జర్గకుండా జాగ్రత్త వహించాలని సీఎం సూచించారు. మహిళా సంఘాలు, యువత ద్వారా ఇటుక సెంట్రింగ్ యూనిట్ల తయారీ కేంద్రాల ఏర్పాటు చేయాలని సీఎం తెలిపారు. తక్కువ ధరతో నాణ్యమైన ఇండ్లు నిర్మాణం చేసేందుకు అనేక కొత్త పద్ధతులు, సాంకేతికత వచ్చాయని, వీటిని లబ్ధిదారులకు తెలియజేయాలని సీఎం తెలిపారు. మండల కేంద్రాలు నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల పరిశీలించేలా కార్యక్రమాలు రూపొందించాలని సీఎం తెలిపారు.జిల్లా కలెక్టర్లు, ఇంచార్జి మంత్రులు మే 29,30 తేదీలలో క్షేత్రస్థాయిలో పర్యటించి వానాకాలం సాగు ఏర్పాట్లు, నకిలీ విత్తనాలు, ధాన్యం కొనుగోలు, ఇందిరమ్మ ఇండ్ల, భూ భారతి పై రిపోర్టు తయారు చేసి జూన్ 1 నాటికి సమర్పించాలని అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లాలో ఘనంగా నిర్వహించాలని సీఎం ఆదేశించారు. పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ.... మే 26,2025 నాటికి యాసంగి సీజన్ లో ప్రభుత్వం 64 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని, గత సంవత్సరం యాసంగి లో కొనుగోలు చేసిన ధాన్యం కంటే 22 లక్షల మెట్రిక్ టన్నుల అధికంగా కొనుగోలు చేయడం పట్ల మంత్రి అధికారులకు అభినందనలు తెలిపారు. యాసంగి ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకుందని, అకాల వర్షాల కారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు పెద్ద ఎత్తున ధాన్యం వచ్చే అవకాశం ఉందని, వీటిని పూర్తి స్థాయిలో మద్దతు ధరకు కొనుగోలు చేయాలని మంత్రి తెలిపారు. ధాన్యం రవాణా నిమిత్తం సమస్యలు రాకుండా రవాణా, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పని చేసి అవసరమైన వాహనాలు అందుబాటులో పెట్టాలని, రైస్ మిల్లర్లు సహకరించని పక్షంలో ఇంటర్మీడియట్ గోదాములకు తరలించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద ఎక్కడా హామాలీల కొరత రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ధాన్యం చెల్లింపులు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేసిన 48 గంటల లోగా పూర్తి చేస్తున్నామని అన్నారు. ధాన్యం కొనుగోలు అంశం పై ఎటువంటి వ్యతిరేక వార్తలు వచ్చినప్పటికీ ఆ వార్తను విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని, తప్పుడు వార్తలు ప్రచారంలో ఉంటే వెంటనే ఖండించాలని మంత్రి ఆదేశించారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... పైలెట్ ప్రాజెక్టు కింద మండలంలో ఎంపిక చేసిన గ్రామాల్లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లలో 15 శాతం మాత్రమే నిర్మాణాలు ప్రారంభమయ్యాయని, మిగిలిన ఇండ్ల పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కేటాయించిన 3,500 ఇందిరమ్మ ఇండ్లలో పైలెట్ గ్రామాల్లో మంజూరు చేసిన ఇండ్లు మినహాయించి మిగిలిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, ఇప్పటి వరకు లక్షా 30 వేల మంది లబ్ధిదారులను అర్హులుగా ఎంపిక చేసినట్లు రిపోర్ట్ ఉందని మంత్రి తెలిపారు.

భూ భారతి చట్టం కింద పైలెట్ మండలాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ప్రజల నుంచి వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను పరిష్కరించి జూన్ 2 నాడు పట్టాలు పంపిణీ చేయాలని అన్నారు. అసైన్మెంట్ భూముల సంబంధించి విక్రయం జరిగిన భూముల సమస్యల పరిష్కారానికి మార్గదర్శకాల ప్రభుత్వం చర్చించి నిర్ణయం తీసుకుంటుందని అన్నారు. ప్రైవేట్ లైసెన్స్ సర్వేయర్లకు జిల్లాల్లో శిక్షణ అందించే కార్యక్రమం ప్రారంభించామని, ఈ ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేయాలని మంత్రి సూచించారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు మాట్లాడుతూ... మే నెలలోనే వర్షాలు రావడం చాలా సంతోషకరమైన అంశమని అన్నారు. వానాకాలం పంట సాగు వ్యవసాయ శాఖ సన్నద్ధం కావాలని, విత్తనాలు, ఎరువుల కొరత రాకుండా కలెక్టర్ లు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. ప్రతి జిల్లాలో టాస్క్ ఫోర్స్ కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి విత్తనాల విక్రయం పర్యవేక్షించాలని, ఎక్కడా నకిలీ విత్తనాలు అమ్మకం జర్గవద్దని అన్నారు. ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు మాట్లాడుతూ.... రుతుపవనాలు వస్తున్న నేపథ్యంలో పెండింగ్ ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వానాకాలం పంట సాగు కోసం రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో పెట్టాలని, అకాల వర్షాల నుంచి రైతులను కాపాడేందుకు ముందస్తు సాగు ప్రోత్సహించాలని అన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు బి. గంగయ్య , సురేష్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





# మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం నిర్వహించాలి : అదనపు కలెక్టర్ డి.వేణు



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** మీ సేవా కేంద్రాలను నిబంధనల ప్రకారం పక్కాగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ డి.వేణు పేర్కొన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో మీ సేవా కేంద్రాల నిర్వహణ పై సంబంధిత అధికారులు, మీ సేవా కేంద్రాల ఆపరేటర్లతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం మీ సేవ కేంద్రాలలో అవసరమైన పెయింటింగ్, అందిస్తున్న సేవలను వివరించేలా నోటీస్ బోర్డు వివరాలను ఏర్పాటు చేసుకోవాలని అదనప కలెక్టర్ తెలిపారు. ప్రజలకు కుల ధ్రువీకరణ పత్రం ఆదాయ ధ్రువీకరణ పత్రం ఇతర ముఖ్యమైన పత్రాల జారీ అంశంలో ఎటువంటి ఫిర్యాదులు రాకుండా విధులు పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. మీసేవా కేంద్రాల నిర్వహణ పట్ల ఆపరేటర్లు అప్రమత్తంగా ఉండాలని, ఫిర్యాదులు వస్తే తహసిల్దార్ నుంచి జిల్లా కలెక్టర్ వరకు ఎవరైనా ఆకస్మికంగా తనకే నిర్వహించ వచ్చని అన్నారు. మీసేవా కేంద్రంలో ప్రతి సర్వీసు కు ఎంత చెల్లించాలి, ఎన్ని రోజులలోసర్టిఫికెట్ జారీ అవుతుందో వివరాలతో సిటిజెన్ చార్టర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మీ సేవా కేంద్ర నిర్వాహకులు సరిగ్గా పని చేస్తే ప్రజలలో మంచి గుర్తింపు వస్తుందని అన్నారు. మీ సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలతో మర్యాదగా ప్రవర్తించాలని ,ప్రజల నుంచి సిటిజన్ చార్టర్ లో పేర్కొన్న మేరకు మాత్రమే నగదును తీసుకోవాలని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఈడిఎం కవిత, మీ సేవా జిల్లా మేనేజర్ విద్యా సాగర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తపోటు, మధుమేహంపై అలసత్వం వద్దు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి పట్టణంలోని UPHCను మంగళవారం జిల్లా ప్రోగ్రాం అధికారి డా. శిరీష సందర్శించారు. పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ద్వారా ఎన్సీడీ వ్యాధిగ్రస్థులకు అందుతున్న వైద్య సేవల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రక్తపోటు, మధుమేహం వ్యాధిగ్రస్థులు చికిత్స తీసుకోవడంలో అలసత్వం వహించకూడదని తెలిపారు.

# కాలభైరవ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే హరీష్ రావు



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** రామారెడ్డి మండలం ఇసనపల్లి, రామారెడ్డి మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ కాలభైరవ స్వామి ఆలయాన్ని భారీ నీటి పారుదల శాఖ మాజీ మంత్రి, తాజా ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ సమక్షంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అదేవిధంగా ఆలయం విశిష్టత గురించి ఈవో ప్రభు గుప్తా వివరించారు. దైవదర్శనానికి రావడం మొదటిసారి అని అన్నారు. అధికారికంగా కాకుండా రావడం జరిగిందని..? కార్యకర్తలకు ఇలాంటి సమాచారం లేకుండానే దైవదర్శనం ఘనంగా దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బుర్ర ప్రభు గుప్తా, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, ఆఫీస్ సబార్డినేటర్ నాగరాజు, భరత్,బిఆర్ఎస్ నాయకులు ఉమ్మడి మండల మాజీ జడ్పిటిసి పడిగల రాజేశ్వరరావు, రామారెడ్డి మండల మాజీ ఎంపీపీ దశరథ్ రెడ్డి, సత్యం రావు, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనుల పరిశీలన




**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో మంగళవారం ఉదయం ఉపాధి హామీ పనులను గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రవణ్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో కార్యదర్శి మాట్లాడుతూ ఇచ్చిన మెజర్మెంట్ ప్రకారము పనులను శ్రద్ధగా చేయాలని ఉపాధి హామీ కూలీలను తెలియజేశారు. ఉపాధి హామీ కూలీలకు అరటి పండ్లను,బిస్కెట్ పాకెట్లను అందజేశారు.

# డుమ్మా కొడుతున్న అధికారి పై జిల్లా కలెక్టర్ కొరడా...



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** అనధికార సెలవులో ఉన్న బీబీపేట పీహెచ్సీ సూపర్వైజర్ సత్యానందును సస్పెండ్ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మంగళవారం ఆయన బీబీపేట ఆస్పత్రిని పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, ఆస్పత్రి పరిసరాలు శుభ్రంగా ఉంచాలని మెడికల్ ఆఫీసర్ను ఆదేశించారు. ఆస్పత్రిలోని సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. పలువురు సిబ్బంది హాజరు రిజిస్టర్లో సంతకాలు చేయలేదని, విధుల్లో లేని వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, ప్రోగ్రామ్ ఆఫీసర్స్ విధుల్లో లేరని గుర్తించారు. వెంటనే వారికి నోటీసులు జారీచేయాలని సూచించారు. అనంతరం ఆస్పత్రుల్లోని వాక్సిన్ రూమ్, ఐపీ రూం, ఐపీ వార్డులను, ఆస్పత్రి వెనుక ఉన్న ఖాళీస్థలాన్ని పరిశీలించారు. ఖాళీస్థలంలోని చెత్తను తొలగించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మెడికల్ ఆఫీసర్ను ఆదేశించారు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు అమ్మాలి..రైతులకు నాణ్యత ఉన్న విత్తనాలు, ఎరువులు అమ్మాలని కలెక్టర్ తెలిపారు. బీబీపేట్ మండల కేంద్రంలోని లక్ష్మి నరసింహా ట్రేడ్స్ ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ , విత్తనాల దుకాణాన్ని కలెక్టర్ సందర్శించారు. ప్రభుత్వం అనుమతించిన విత్తనాలు, ఎరువులను మాత్రమే రైతులకు అమ్మాలని తెలిపారు. దుకాణంలో రికార్డులు, ఈపాస్ మిషన్లను కలెక్టర్ పరిశీలించారు.

# జీవశాస్త్ర, భౌతిక శాస్త్రపరంగా విభజించాలి



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** ఆరు, ఏడవ తరగతి పాఠ్యాంశాలను జీవశాస్త్ర, భౌతిక శాస్త్రపరంగా విభజించాలని తెలంగాణ బయోసైన్స్ ఫోరమ్ కామారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి రాజుకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పదవ తరగతి వరకు జీవశాస్త్ర మార్కులను వంద మార్కులకు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రతాపరెడ్డి, కృష్ణకర్, సురేష్, పంపరి ప్రవీణ్ కుమార్, హన్మంత్ రెడ్డి, కుంట రాములు, పవన్ కుమార్, సత్యనారాయణ అంభీర్ మనోహర్, శేఖర్,రాజేశ్వర్, పాల్గొన్నారు. బాపురెడ్డి,రమణ తదితరులు

# సింగరేణి ఉన్నత పాఠశాలలో హెడ్ మాస్టార్ గా బి.సంతోష్



**చట్టం రామగుండం :** సింగరేణి ఉన్నత పాఠశాల, సెక్టర్.2 హెడ్ మాస్టార్ గా భాధ్యతలు చేపట్టిన బి.సంతోష్, అర్జీ 1 ఏరియా జిఎం లలిత్ కుమార్ ని మర్యాద పూర్వకంగా కలిసి వారికి పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి పాఠశాల ద్వారా నాణ్యమైన విద్యను అతి తక్కువ ఫీజుతో అందిస్తున్నామని, విద్యార్థులు చక్కగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మరియు సింగరేణికి మంచి పేరు తీసుకొని వచ్చేల విధ్యార్థులకు మంచి ఉన్నత విధ్యను భోధించాలని సూచించారు. పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాలను అందించేందుకు ఆర్జీ 1 యాజమాన్యం ఎల్లవేళలా సిద్ధంగా ఉందని, విద్యార్థులు బాగా చదివి, మంచి అవకాశాలు అందిపుచుకోనేలా వారిని తీర్చిదిద్దాలని జిఎం సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ మరియు కరస్పాండెంట్ డి.కిరణ్ బాబు, సీనియర్ పిఒ హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

# ఖనిలో ఘనంగా మాత రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతి



**చట్టం రామగుండం :** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్ లో, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సతీమణి, మాత రమాబాయి అంబేద్కర్ 89వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నాతరి రాయమల్లు, సీనియర్ హైకోర్టు అడ్వకేట్ గొర్రె రమేష్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, మాత రమాబాయి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం మాట్లాడారు, బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాయడంలో మాత రమాబాయి అంబేద్కర్ ది కీలకపాత్ర అన్నారు, కటిక బీదరికాన్ని అనుభవించిన రమాబాయి అంబేద్కర్ దళిత బహుజన అనగారిన వర్గాల చైతన్యం కోసం తాను, తన నలుగురు పిల్లలు రక్తహీనత వ్యాధితో మృత్యువాత పడి, భారతదేశ బహుజనులకు దిక్సూచి అయ్యారని అన్నారు. అనగారిన వర్గాల కోసం మాత రమాబాయి అంబేద్కర్ పడిన శ్రమ త్యాగం స్ఫూర్తిని ఇవ్వడం వల్లనే బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగం రాసిన సమయంలో అన్ని వర్గాలను పరిగణలోకి తీసుకొని భారత రాజ్యాంగాన్ని రాశారన్నారు, మాత రమాబాయి అంబేద్కర్ త్యాగం మరువలేమన్నారు, వారి ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య, సీనియర్ నాయకులు కలవల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన జువ్వాడి నర్సింగరావు




**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండల కేంద్రంలో సీఎం సహాయనిధి విడుదల అయిన చెక్కులను 40 మంది లబ్దిదారులకు 14,72,000/పద్నాలుగు లక్షల డెబ్బై రెండు వేల రూపాయల విలువ గల 40 చెక్కులను పంపిణీ చేసిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు సీఎం సహాయానిధి చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేయడమే నా లక్ష్యం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్



**చట్టం రామగుండం :** రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్యమైన అభివృద్ధి పనులను కళ్యాణ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ప్రజలతో కొబ్బరికాయ కొట్టించి ప్రారంభించారు. ఎన్టీఆర్ నగర్ నుండి 2ఇన్ క్లైయిన్ STP వరకు అమృత్2 పథకం కింద 2 కిలోమీటర్ల పొడవైన క్లోజ్ డ్రెయిన్ నిర్మాణ పనులకు ప్రాజెక్టు మొత్తం వ్యయం రూ.20 కోట్లతో శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమం కళ్యాణ్ నగర్ ప్రాంతంలో ఏర్పాటు చేయబడింది. అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో పాటు వివిధ ప్రాంతాల నుండి ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయిన తరువాత వర్షపు నీటి నిల్వలు, డ్రెయినేజ్ సమస్యలు గణనీయంగా తగ్గుతాయని భావిస్తున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, "రామగుండం నగర అభివృద్ధికి ప్రభుత్వం ఇచ్చిన నిధులను సమర్థవంతంగా వినియోగిస్తున్నాం. ప్రజల సమస్యలపై సత్వర స్పందన, నిర్మాణాత్మక పరిష్కారమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు రామగుండం పట్టణ ప్రగతిలో మరో మైలురాయిగా నిలుస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ EE రామన్, DE నాయక్, సంబంధిత మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు ఉన్నారు.

# సర్దార్ పటేల్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డ్




**చట్టం / పరకాల :** నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న అచ్చ సుదర్శన్ కు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఇన్నోవేటివ్ టీచర్ అవార్డు రావడం జరిగింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని గుజరాత్ రాష్ట్రంలోని ఉంజా పట్టణంలో ఈ అవార్డు కార్యక్రమం జూన్ 5వ తారీఖున జరుగుతుందని ఆరోజు అందజేయడం జరుగుతుందని ఆ సంస్థ అధ్యక్షులు శైలేష్ కుమార్ తెలియజేశారు. ఈ అవార్డుకు భారతదేశంలోని 13 రాష్ట్రాలలో పనిచేస్తున్న ఇన్నోవేటివ్ టీచర్స్ ను తెలుసుకొని తెలంగాణ నుండి అచ్చ సుదర్శన్ ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.అచ్చ సుదర్శన్ పాఠశాలలో వినూత్న కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులను తీర్చి దిద్దుతున్న క్రమాన్ని సోషల్ మీడియా ద్వారా తెలుసుకొని ఈ అవార్డుకు అచ్చ సుదర్శన్ ను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.

# ఎమ్మెల్సీ కవిత పై ఎంపీ రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

- **తూప్రాన్ మహంకాళి దేవాలయంలో ప్రత్యేక పూజలు**
- **వెంకటాయిపల్లిలో నూతన పోస్టాఫీసు ప్రారంభం**
- **కవిత జూన్2 న కొత్త పార్టీ పెడుతుందనీ వ్యాఖ్య**
- **కవిత, కేసీఆర్ లపై సంచలన వ్యాఖ్యలు**




**చట్టం, తూప్రాన్:** తూప్రాన్ మండలంలో మెదక్ బీజేపీ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు పర్యటించారు. వెంకటాయపల్లి లో నూతనంగా ఏర్పాటు చేసిన బ్రాంచ్ పోస్టాఫీసును ఎంపీ రఘునందన్ రావు రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు. అంతకుముందు తూప్రాన్ లోని శ్రీ ఉజ్జయిని మహాకాళీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కిష్టాపూర్ గ్రామంలోని పోచమ్మ గుడి వద్ద ఆయనకు కిష్టాపూర్ ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఎంపీ మాట్లాడుతూ వెంకటాయిపల్లి లో పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలని తాజా మాజీ సర్పంచ్ లంబ వెంకటమ్మ కుమారుడు లంబ రమేష్ యాదవ్ ప్రజలు కోరగా పోస్ట్ ఆఫీసులను మంజూరు చేయడం జరిగిందన్నారు. పోస్ట్ ఆఫీస్ లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పేద ప్రజల అవసర నిమిత్తం అనేక స్కీములను కల్పించారన్నారు. ముఖ్యంగా ఆడపిల్లలకు సుకన్యా యోజన, పి.ఎం.జె.వై రెండు రూపాయల స్కీము ఇలా అనేక ఆసక్తికర పథకాలను ప్రవేశపెట్టాడని పేర్కొన్నారు. వాటిని పల్లెటూరి ప్రజలు సద్వినియోగ పర్చు కోవాలన్నారు. పోస్ట్ ఆఫీస్ ప్రారంభించిన అనంతరం అనంతరం మీడియాతో ఎంపీ రఘునందన్ రావు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కేసీఆర్ లపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. కవిత జూన్2 న పార్టీ పెట్టొచ్చని సంచలన వ్యాఖ్యలు చేశారు. చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు 12వందల మంది తెలంగాణ బిడ్డలు అమరులై తెచ్చుకున్న తెలంగాణ ను ఒకే కల్వకుంట్ల కుటుంబం పాలైందని అన్నారు. 10 సంవత్సరాలు అధికారంలో ఉండి తెలంగాణ కు పట్టిన శని వదిలిందనుకొని ప్రజలు బుద్ధి చెప్పి ఇంట్లో కూర్చోబెట్టిన కల్వకుంట్ల ఫ్యామిలీ కి బుద్ధి రావడం లేదని ఎద్దేవా చేశారు. దేవుడు దయ్యాలు అంటూ కవిత మాట్లాడడం ఇదో డ్రామా అని అన్నారు. బిఆరెస్ పార్టీ కాళీ అవుతుందని భావిస్తున్న తరుణంలో కేసీఆర్ కొత్త నాటకానికి తెరలేపి కవితను పార్టీ పెట్టడానికి ఉసిగొల్పుతున్నారని ఖీలక వ్యాఖ్యలు చేశారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్, గజ్వేల్ ఇన్చార్జి సాయి, సర్పంచ్ ల ఫోరం తాజా మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నత్తి మల్లేష్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ నర్సోజి, కంటాయపాలెం వేణుగోపాల్, తాటి విట్టల్, మున్సిపల్ ప్రెసిడెంట్ జానకి రాం గౌడ్, లంబ రమేష్, పిట్ల పోచయ్య, మధుసూదన్ రెడ్డి, సంఖ్య యాదగిరి, నరసింహ రెడ్డి, మధు, శ్రీనివాస్, గట్టు అమర్ గుప్త, మనోహర బాద్ ఆయిలయ్య యాదవ్, పలువురు బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# KTR కి ACB నోటీసులు...



**చట్టం వికారాబాద్ ప్రతినిధి :** ఫార్ములాఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ KTR ని ఈ నెల 28న విచారణకు రావాలని ఏసీబీ మరోసారి నోటీసులు జారీ చేయడం కాంగ్రెస్ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం. ఇప్పటికే అన్ని సామాజిక మాధ్యమాలలో ప్రకటించిన కేటీఆర్ షెడ్యూల్ ప్రకారం తన విదేశీ పర్యటనలో భాగంగా వివిధ దేశాల మేధావులు, రాజకీయ నాయకులు, విద్యార్థులను కలవనున్నారు. అమెరికా లోని డాలస్‌లో జరగనున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సంబరాల తో పాటు బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ వేడుకల్లో పాల్గొంటారు అలాగే లండన్ లో జరిగే పలు కీలక కార్యక్రమాల్లో కూడా ఆయన పాల్గొననున్నారు, ఈ నెల 30న లండన్ లో జరిగే ఇండియా వీక్ 2025 లో కేటీఆర్ ప్రధాన ఉపన్యాసం చేయనున్నారు.బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ కేటీఆర్ పర్యటన ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నది... ఇది చూసి ఓర్వలేని కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా సరే అక్కడ జరిగే పార్టీ కార్యక్రమాలను ఆపడానికి కేటీఆర్ పర్యటనను రద్దు చేయాలని కుట్రపూరితంగా ఏసీబీ నోటీసులు జారీ చేయించింది. ఇప్పటికే ఒకసారి కేటీఆర్ గారిని ఏసీబీ ప్రత్యేక బృందం సుదీర్ఘంగా విచారించింది, ఇది పూర్తిగా డమ్మీ కేసు అని తేలిపోయింది... అయినప్పటికీ ఇలాంటి సమయంలో ACB నోటీసులు జారీ చేయడం ద్వారా కేసు పూర్తిగా రాజకీయ వేధింపుల కోసమే పెట్టినట్టుగా మరోసారి స్పష్టమవుతుంది. ప్రజాసమస్యలపై పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి, ప్రజలకు సమాధానం చెప్పలేక మరియు BRS పార్టీని రాజకీయంగా ఎదుర్కోలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి చర్యలకు పాల్పడుతుంది. అక్రమంగా కేసులను నమోదు చేస్తూ BRS పార్టీ నాయకులను భయపెట్టలేరని గుర్తుపెట్టుకోవాలని తెలియజేస్తూ... KTR కి మరోసారి ACB నోటీసులు జారీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాను.

# అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలి

**చట్టం, నవీపేట్ :** అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి నాయకుడి శ్రీనివాస్ మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి సానుకూలంగా స్పందించి అర్హులైన ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, స్థలం లేని వారికి స్థలం, సొంత జాగా కలిగిన వారికి ఐదు లక్షల రుణం అందిస్తామని వారు హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. అందరికీ సంక్షేమ పథకాలు అందెలా చూస్తామని హామీ ఇచ్చన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి సిపిఎం పార్టీ నాయకులు, సిఐటియు నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఎస్పీ రాజేష్ చంద్ర



**చట్టం, ఎల్లారెడ్డి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్ష కేంద్రాన్ని ఎస్పీ రాజేష్ చంద్ర పరిశీలించారు. అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్నాయని అన్నారు. పరీక్షా కేంద్రంలో భద్రతా చర్యలను పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఆటంకం కలగకుండా పరీక్షలు కొనసాగడాన్ని ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఫ్లయింగ్ స్క్వాడ్ సభ్యులు జేఎల్ శంకర్, డీటీ తిరుపతి పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఇద్దరు విద్యార్థులు గైర్హాజరు అయినట్లు పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి కేంద్రంలోని ప్రిన్సిపాల్, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ ఆఫీసర్‌లు సమర్థవంతంగా విధులు నిర్వర్తించారని అధికారులు తెలియజేశారు.

## గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

**చట్టం పెద్దపల్లి:** 202425 సంవత్సరంలో ప్రభుత్వం ఎడిట్ స్కూల్స్ గిగ్ , ప్లాట్ ఫాం కార్మికులు ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో సంఘటిత అసంఘటిత రంగాల్లో పనిచేసే గిగ్, ప్లాట్ ఫాం కార్మికులను కలుపుకొని సామాజిక భద్రత విస్తరిస్తున్నట్లు తెలిపారు. 202526 సంవత్సరాలకు సంబంధించి ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి యోజన, ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను ఇట్టి కార్మికులకు విస్తరిస్తున్నామని, ఈ శ్రమ పోర్టల్ లో కార్మికుల నమోదు చేసుకుంటే వారికి గుర్తింపు కార్డులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.భారత ప్రభుత్వ కార్మిక ఉపాధి మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు మే 31 వరకు ప్రత్యేక నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాన్ని కొరియర్ హోమ్ సర్వీసెస్ ,ఫుడ్ డెలివరీ ,ఏసీ టెక్నీషియన్, గ్రాఫిక్ డిజైనర్స్ తో పాటు అమెజాన్, ఫ్లిప్ కార్ట్ ,జొమాటో సంస్థల్లో పనిచేస్తున్న కార్మికులందరూ వినియోగించుకోవాలని, తప్పనిసరిగా ఈ శ్రమ్ పోర్టల్ లో పేర్లు నమోదు చేసుకోవాలని సహాయ కార్మిక అధికారి ఎంకే హేమలత ప్రకటనలో పేర్కొన్నారు.

## రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరం



**చట్టం పెద్దపల్లి:** జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి కార్యాలయంలో పి.సి.పియన్.డి.టి. అడ్వైజరి కమిటి సమావేశంను డా. జి. అన్నా ప్రసన్నకుమారి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 31 స్కానింగ్ కేంద్రాలు రిజిస్ట్రేషన్ అయినాయి అన్నారు. వీటిలో ప్రతి నెల కొన్నింటిని తనిఖీ చేస్తూ, అన్నీ కేంద్రాలు తనిఖీ అయ్యేలా చూస్తున్నాము అని అన్నారు. రిజిస్ట్రేషన్ లేకుండా స్కానింగ్ మిషన్ కలిగి ఉండడం నేరం అని, మా దృష్టి కి రాకుండా, ఇప్పటికైనా స్కానింగ్ మిషన్ కలిగి వున్న హాస్పిటల్ లు ఏమైనా వుంటే పి. సి. పి. ఎన్.డి.టి. చట్టం 1994 ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి అని అన్నారు. లేనిచో కఠిన చర్యలు చట్ట ప్రకారం తీసుకోక తప్పదు అని అన్నారు. గోదావరిఖని లోని లోటస్ స్కాన్ కేంద్రం రిన్యూవల్ కొరకు, పెద్దపల్లి లోని తిరుమల ఆసుపత్రి న్యూ రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తులు సమర్పించగా, సలహా కమిటీ పరిశీలించి జిల్లా అప్రోప్రేయేట్ అథారిటీకి సిఫార్సు చేసినారు.ఈ మధ్య తనిఖీ చేసిన స్కానింగ్ కేంద్రాలు,తీసుకున్న చర్యలను, ఎదుర్కొన్న ప్రతిబంధకాలను ఈ కమిటీలో సమీక్షించారు. ఈ సంధర్భంగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.రాకేష్ చట్ట పరమైన సలహాలు ఇచ్చారు. జిల్లా వైద్య,ఆరోగ్య శాఖాధికారి, టీమ్ సభ్యులు గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ వ్యతిరేక చట్టం ను పకడ్బందిగా అమలు చేయుచున్నందుకు అడ్వైజరి కమిటీ సభ్యులు అభినందించారు.ఇంకా తనిఖీలు పెంచాలి అని అన్నారు.ఈ సమావేశంలో డా. వి. వాణిశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్ (యం.హెచ్.ఎన్), డా. స్రవంతి, గైనకాలజిస్ట్, డా. రవీందర్ (పిడియాట్రిషియన్), కె. రాజగోపాల్, రెడ్ క్రాస్ సోసైటి, అధ్యక్షులు, జగన్ డి.పి. ఆర్. ఓ. పాల్గోన్నారు.


## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు




**చట్టం పెద్దపల్లి:** జిల్లాలో నిర్వహించు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ డి.వేణు లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు మాట్లాడుతూ.... రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జరుగుతాయని, జిల్లాలోని ప్రతి శాఖకు చెందిన అధికారులు , సిబ్బంది వేడుకలకు తప్పనిసరిగా హాజరు కావాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు సంబంధించి ఫ్లాగ్ ఏర్పాట్లు, గ్రౌండ్ సిద్ధం చేయడం మొదలగు ఏర్పాట్లు పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్ర అవతరణ వేడుకల డయాస్ ,సీటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ ఆర్ &బీ అధికారులను ఆదేశించారు. ప్రోటోకాల్ ప్రకారం సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, అన్నారు. వేడుకల వద్ద ఏ.ఎన్.ఎం ఆధ్వర్యంలో వైద్య బృందాలచే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని, అవసరమైన మేర త్రాగు నీటి సరఫరా పనులు మున్సిపల్ కమిషనర్ ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వేడుకలకు ఆహ్వాన పత్రాలు ప్రోటోకాల్ ప్రకారం ప్రతి ఒక్కరికీ అందాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలోని స్వశక్తి మహిళా సంఘాల ప్రతినిధులు హాజరయ్యేలా మెప్మా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్య అతిథి అందించే సందేశం రూపొందించేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాల వివరాలను క్లుప్తంగా మే 28 నాటికి సాయంత్రం నాటికి అందజేయాలని అన్నారు. ముఖ్య అతిథి గౌరవ వందనం, ఇతర బందోబస్తు ఏర్పాటు పకడ్బందిగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో డి సి పి. కరుణాకర్ ఏ సి పి.జి. కృష్ణ ఆర్డిఒ గంగయ్య కలెక్టరేట్ సి విభాగం సూపరింటెండెంట్ ప్రకాష్, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్లు అప్పగించాలి

- **జూన్ 10 లోపు మంత్రి చేతుల మీదుగా గృహ ప్రవేశ నిర్వహణ**
- **పెద్దపెల్లి లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిశీలన**
- **ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు**



**చట్టం పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి పట్టణంలోని చందపల్లి, రాంపల్లిలో ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయాన్ని మంగళవారం రోజున జిల్లా కలెక్టర్ కోయ హర్ష తో కలిసి పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ.. డబుల్ బెడ్ రూమ్ సముదాయం వద్ద ప్రజా ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్డు, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేశామని ఎమ్మెల్యే తెలిపారు. పెండింగ్ ఉన్న చిన్న చిన్న పనులను పూర్తి చేసి ఎంపిక చేసుకున్న లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నాడు అప్పగించాలని ఎమ్మెల్యే విజయరమణా రావు తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఇంటి తాళాలు అప్పగించి, ఇండ్లు శుభ్రం చేయించాలని, ప్రతి ఒక్కరికి ఓనర్ పేరు మీద విద్యుత్ మీటర్ మంజూరు చేయాలని ఎమ్మెల్యే తెలిపారు. జూన్ 10 లోపు మంత్రి వర్యుల సమయం తీసుకుని వారి చేతులమీదుగా లబ్ధిదారుల గృహ ప్రవేశం చేయించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఎమ్మెల్యే విజయరమణా రావు ఆదేశించారు. ఈ పర్యటనలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, నూగిలా మల్లయ్య, భూతగడ్డ సంపత్, మాసర్త్, మరియు సంబంధిత అధికారులు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.


## ఇంటర్, డిగ్రీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు



**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని అరుణోదయ డిగ్రీ కళాశాలలో ఇంటర్మీడియట్ , డిగ్రీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అర్హులైన మెరిటోరియస్ విద్యార్థులకు ఆర్థికంగా సహాయం చేయడానికి రూపొందించిన మేరిట్ కమ్ మీన్స్ ఆధారిత స్కాలర్షిప్ పథకం ద్వారా వచ్చిన చెక్కులను విద్యార్థులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించారు. ఇంటర్మీడియట్ , డిగ్రీలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు రానున్న రోజుల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు కరస్పాండెంట్ పోతని ప్రవీణ్ కుమార్, ప్రిన్సిపల్ పోతని నవీన్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# "రంగులకు భావుకత నేర్పిన రాజా రవి వర్మ"





**చట్టం, డెస్క్ :** "తైల వర్ణాలలో అద్భుతమైన చిత్రాలను, పౌరాణిక ఘట్టాలను చిత్రించిన తొలి భారతీయ చిత్రకారుడు రవివర్మ". "ఎంతటి పేరుప్రఖ్యాతులు గడించిన, విమర్శలు, కుటుంబ సమస్యలు ఎదురైన తన చిత్రకళ కొరకు కడదాక ప్రయత్నం చేసిన భారతీయ చిత్రకారుడు రవివర్మ" రాజా రవి వర్మ రామాయణ, మహాభారతం లోని ఘట్టాలను చిత్రాలుగా మలచి మంచి గుర్తింపు పొందాడు. భారతీయ సాంప్రదాయిక, పాశ్చాత్య చిత్రకళా మెళకువల సంగమానికి రవివర్మ చిత్రాలు చక్కని ఉదాహరణలు.చీరకట్టుకున్న స్త్రీలను అందంగా, చక్కని వంపు సొంపులతో చిత్రించడంలో అతనికి అతనే సాటి. 1873లో జరిగిన వియన్నా కళా ప్రదర్శనలో మొదటి బహుమతిని గెలుచుకున్నప్పుడు ఆయన గురించి ప్రపంచానికి తెలిసింది. అప్పటి వరకు ఆయనో సాధారణ చిత్రకారుడు మాత్రమే. భారతీయ చిత్రకళా చరిత్రలో గొప్ప చిత్రకారునిగా గుర్తింపు పొందిన రాజా రవి వర్మ, 1906లో, 58 సంవత్సరాల వయసులో మధుమేహంతో మరణించాడు. ఇతను మరణించేనాటికి కిలామానూరు ప్యాలెస్‌లో 160 దాకా రవివర్మ చిత్రాలు ఉండేవని,ఆ తరువాత వాటిని అధికారికంగా తిరువనంతపురంలోని చిత్రా ఆర్ట్ గ్యాలరీకి అందచేసినట్టు తెలుస్తుంది. కిలమానూరు ప్యాలెస్‌లో రవివర్మ పుట్టిన ఇల్లు,ముందు భాగంలో ఇతని స్టూడియోలను ఇప్పుడు కూడా చూడవచ్చు. రాజా రవివర్మ కేరళలో తిరువనంతపురానికి 25 మైళ్ళ దూరంలోని కిలమానూరు రాజప్రాసాదంలో ఉమాంబ తాంబురాట్టి, నీలకంఠన్ భట్టాద్రిపాద్ దంపతులకు జన్మించాడు.చిన్నతనంలోనే ఇతను చూపిన ప్రతిభ వలన ఇతనిని, ట్రావెన్ కూర్ మహారాజా అయిల్యమ్ తిరునాళ్ చేరదీసి ప్రోత్సహించాడు. అక్కడి ఆస్థాన చిత్రకారుడయిన శ్రీ రామస్వామి నాయుడు దగ్గర కొద్దిరోజులు శిష్యరికం చేశాడు. తైల వర్ణ చిత్రకళను బ్రిటీషు దేశస్థుడయిన "థియోడార్ జెన్సన్" వద్ద నేర్చుకున్నాడు. పాశ్చాత్య చిత్రకళలోని శక్తి, భావ వ్యక్తీకరణ,చిత్రాలు వేసేవిధానం, భారతీయ శైలికి అనుకూలంగా మార్చి ఎన్నో అందమైన చిత్రాలను వేయగలిగాడు రవివర్మ. రవివర్మ తన చిత్రాల ఇతివృత్తాల కోసము భారత దేశమంతటా తిరుగుతూ,ప్రతి దృశ్యాన్ని చిత్రానికి అనుకూలంగా మార్చుకునేవాడు. హిందూ దేవతాస్త్రీల చిత్రాలను దక్షిణ భారత స్త్రీలలాగా ఊహించి అందంగా చిత్రించడానికి ప్రయత్నించాడు. ముఖ్యంగా మహా భారతంలోని నలదమయంతుల, శకుంతలా దుష్యంతుల కథలలోని ఘట్టాలను చిత్రాలుగా చిత్రించి ఎంతో పేరు సంపాదించాడు. రాజా రవివర్మ తరువాత నుండి భారతీయుల ఊహలలో పౌరాణిక పాత్రలన్నీ రవివర్మ చిత్రాలలాగా మారి పోయాయి. రవివర్మతరచుగా తన చిత్ర శైలిలో ప్రదర్శనాత్మకంగానూ, ఛాందసంగానూ ఉంటాడన్న విమర్శలను ఎదుర్కొన్నాడు. అయినాకూడా తనకు తానుగా నచ్చిన చిత్రాలను వేయడం మాత్రం మార్చు కోలేదు. 1894లో లిథోగ్రాఫిక్ యంత్రాలు, చిత్రించడానికి అనువైన పరికరాలు, సాంకేతిక నిపుణులను జర్మనీ నుంచి తెప్పించి,మన దేశంలోనే మొదటి సారిగా అత్యాధునిక ప్రెస్ ను ముంబైలో ప్రారంభించాడు. అయితే అక్కడ స్థలాభావం కారణంగా, ఆ సమయంలోనే ప్లేగు వ్యాధి వ్యాపించడం వల్ల, కార్మికులు సరిగా లభించకపోవడం వలన నానా ఇబ్బందులు ఎదుర్కొని,చివరకు నాలుగు సంవత్సరాల తరువాత మహారాష్ట్ర లోనే కొండల నడుమ ఉన్న "మలవాలి" అనే గ్రామానికి తన నివాసాన్ని మార్చుకున్నాడు. ప్రెస్ పక్కనే తన నివాసాన్ని ఏర్పరుచుకుని, ఎప్పటికప్పుడు దాని అభివృద్ధికి,చిత్రకళా నైపుణ్యం పెంపొందించు కునుటకు ప్రయత్నించాడు. రవి వర్మ 1904 లో ప్రెస్ ను ఒక జర్మన్ సాంకేతిక నిపుణుడికి అమ్మేసి, దానితో పాటు వంద చిత్రాలకు కాపీరైట్ కూడా ఇచ్చాడు. అయితే 1972లో జరిగిన అగ్ని ప్రమాదంలో ప్రెస్ కు భారీ నష్టం జరిగింది. ఆ తర్వాత మిగిలిన చిత్రాలను, పరికరాలను ప్రెస్ చుట్టు పక్కల నివసించేవారికి ఇచివేయగా,మిగిలిన వాటిని ముంబై, పుణే ప్రభుత్వాలు కొన్నింటిని మాత్రమే సేకరించి భద్రపరచగలిగాయి. రవివర్మ బొమ్మల కొలువులో ఎన్నో అద్భుత చిత్రాలు ఉన్నవి. అందులోఅష్ట సిద్ధి, లక్ష్మి, సరస్వతి,భీష్మని ప్రతిజ్ఞ,కృష్ణుని అలంకరించే యశోద,గంగావతరణంపేరు తెచ్చినచిత్రాలు. పల్లె పడుచు, అలోచనలో మునిగిపోయిన స్త్రీ,దమయంతి హంస సంవాదం, వాద్యకారుల బృందం,సుభద్రార్జునులు ,లేడీ విత్ ఫ్రూట్స్,శకుంతల, శ్రీ కృష్ణ రాయబారం, రావణ జటాయు వధ, ఇంద్రజీత్ విజయం, బిక్షకుల కుటుంబం, గుడి వద్ద దానాలు ఇస్తున్న స్త్రీ,వరుణుని జయించిన రాముడు,కీచకుని కలవటానికి భయపడుతున్న ద్రౌపది,శంతనుడు మత్స్యగంధి, ప్రేమ లేఖ వ్రాస్తున్న శకుంతల,కణ్వుని ఆశ్రమములోని బాలిక లాంటి పెక్కు చిత్రాలు చాల గొప్పగా పెరుగాంచాయి. రవివర్మ తాత్విక దృష్టి గురించి పాశ్చాత్య చిత్రకళా శైలి మీద అతని అవగాహన గురించి గాని ఎవరికీ తెలియదు. రవివర్మ చిత్రకళపైన తీక్షణమయిన పరిశోధన చేసే వారికి రవివర్మ వ్రాసిన ఎటువంటి పుస్తకాలూ లేకపోవటము వలన వారి పరిశోధన అసంపూర్తిగా మిగిలిపోతుంది. కాని రవివర్మ తమ్ముడు, రాజరాజవర్మ అప్పట్లో రాసిన దినచర్య వల్ల కొంత వరకు రవివర్మ జీవితము,ఆర్థిక పరిస్థితి,అప్పటి సమకాలికుల తోడ్పాటు, మానసిక ఆవేదనలు మొదలగు వాటిని కొంతవరకు తెలుసుకొనే అవకాశం కలిగింది. రాజరాజవర్మ స్వతహాగా మంచి పేరున్న చిత్రకారుడు కావడం వల్ల, రవివర్మకు చిత్రాలు చిత్రించడంలో సహాయము చేస్తూ ,ఒక మంచి మిత్రుని వలె,ఒక సహాయకుని వలె ఉండడం వల్ల కొంత సమాచారం బయటి ప్రపంచానికి తెలిసింది. రవివర్మ కొంతమంది దగ్గర చిత్రకళా నైపుణ్యాలు నేర్చుకున్నప్పటికి స్వతహాగా వేసిన చిత్రాలు వారికి మంచిపేరు తెచ్చిపెట్టాయి. రవివర్మపై అప్పటి మేధావివర్గం చేసిన విమర్శలు, వాటికి వారు చూపిన ఆధారాల వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు తప్పలేదు. ఎందుకంటే రవివర్మ చిత్రించిన చిత్రాలను వివిధ రకాల ఉపయోగాల కోసం విపరీతంగా ముద్రించటం వలన, భారతీయ ఇతిహాసాలను తనదైనశైలిలో చిత్రించటం వలన సాంప్రదాయ భారతీయ చిత్రకళా శైలి మరుగున పడిపోయిందనే విమర్శను ఎదుర్కొన్నాడు. అతని చిత్రకళను సాంప్రదాయశైలి కోసం విద్యలాగ నేర్చుకోవలసిందే అనే భావనకు ఊతమివ్వడం ద్వారా శైలిపరంగా, ఇతివృత్త పరంగా గొప్పదైంది. అయిన భారతీయ చిత్రకళను బలహీనపరిచాడని కొంత మంది అభిప్రాయం వెలిబుచ్చి, అది తప్పు అని చెప్పటానికి సరైన ఉదాహరణలుగా మధుబని జానపద చిత్రకళను పశ్చిమ బెంగాల్ లోని దుర్గాదేవి మూర్తులను చూపించారు. రవివర్మ చిత్రాలలో ఖచ్చితంగా ఇటువంటి చురుకైన భావవ్యక్తీకరణ లోపించడం వల్ల కొంత ఇబ్బంది పడక తప్పలేదు. తనకు నచ్చిన కళా నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మరింత పదునుపెడుతూ మెరుగైన చిత్రాలకు ప్రయత్నించడం రవివర్మ గొప్పతనంగా భావించవచ్చు. పౌరాణిక పాత్రల రూపకల్పనలోని పౌరాణిక సూత్రాలను విస్మరించటం ద్వారా రవివర్మ గొప్పవైన పౌరాణిక నాయకులను, సామాన్య మానవుల స్థాయికి దిగజార్చాడని, అవే భావనలు ప్రసార సాధనాలైన సినిమా, దూరదర్శన్‌లకు పాకిపోయాయని కొందరు వాదించారు. ఏది ఏమైనా భారతీయ గొప్ప చిత్రకారుడని మాత్రం ఒప్పుకోక తప్పలేదు. "ఫాదర్ ఆఫ్ ఇండియన్ సినిమా" గా పేరుగాంచిన దాదాసాహెబ్ ఫాల్కే, తో పాటు ఎందరో గొప్పవ్యక్తులు రవివర్మ చిత్రాల వల్ల ప్రభావితం అయ్యారు. రాజా రవివర్మ చిత్రకళకు చేసిన మహోన్నత ఉపకారానికి గానూ కేరళ ప్రభుత్వం అతని పేరిట "రాజా రవివర్మ" పురస్కారాన్ని ఏర్పాటు చేసింది. ఈ పురస్కారం ప్రతి ఏటా కళలు, సంస్కృతి అభ్యున్నతికై, విశేష కృషి చేసిన వారికి ఇస్తుంది.రాజా రవివర్మ పేరిట కేరళలోని మావలికెరలో ఒక ఫైన్ఆర్ట్స్ కళాశాలను నెలకొల్పారు. రవివర్మపై గల ఆసక్తి వల్ల సినిమా, వీడియోలలో కుడా అతని చిత్రాలను ఉపయోగించు కుంటున్నారు. రవివర్మ చిత్రించిన కొన్ని చిత్రాలను బరోడా లోని మహారాజా ఫతేసింగ్ మ్యూజియంలో, మైసూర్,తిరువాంకుర్, ఉదయపూర్, చెన్నై,న్యూఢిల్లీ తదితర నగరాల్లోని ఆర్ట్ గ్యాలరీలో కుడా నేటికీ మనం చూడవచ్చు. మన దేశస్తులే కాక వివిధ దేశాల ప్రముఖుల ప్రశంసలు పొందిన ఎన్నో చిత్రాలు వర్మ కుంచె నుండి వెలువడ్డాయి. 60 సంవత్సరాలు నిండినాక సన్యాసం స్వీకరించాలని అనుకున్న రవివర్మ 59 ఏళ్లకే 1906 అక్టోబర్ 2 మరణించడం విచారకరం. అనారోగ్యంగా ఉన్నప్పుడు ప్రారంభించిన "కాదంబరి" చిత్రం అసంపూర్తిగానే మిగిలి పోయింది.భారతదేశ చరిత్ర ఉన్నాన్నాళ్ళు భారతీయులు గర్వించదగ్గ చిత్రకారునిగా పేరుపొందిన రవివర్మ ఏనాటికైనా గొప్పవాడే.


**గడప రఘుపతిరావు రాష్ట్రఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత9963499282**
**raghupatiraog@gmail.com**

## హైదరాబాద్‌లో భారీ వర్షం..



**చట్టం:** హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. కొండాపూర్, మియాపూర్, లింగంపల్లి, జూబ్లీహిల్స్, మాదాపూర్, హైటెక్‌సిటీ, గచ్చిబౌలి, యూసుఫ్‌గూడ, మల్కాజ్‌గిరి, నేరేడ్‌మెట్ తో పాటు పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, పటాన్‌చెరు, నిజాంపేట, బాచిపల్లిలో వర్షం పడింది. అల్వాల్, శామీర్‌పేట, జవహర్‌నగర్, దమ్మాయిగూడ, ఒక్కసారిగా కురిసిన ఈదురుగాలులతో కూడిన వర్షానికి వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రోడ్లపై నీరు నిలిచిపోయింది. పలుచోట్ల ట్రాఫిక్ స్తంభించింది. ఇదిలా ఉండగా.. రాబోయే మూడుగంటల్లో హైదరాబాద్‌లో భారీ వర్షం కురిసేందుకు అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. భారీ వర్షాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరం ఉంటేనే బయటకు రావాలని అధికారులు సూచించారు.

## న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం చేయాలి: హైకోర్టు న్యాయవాది భానుమూర్తి




**చట్టం, ఖైరతాబాద్:** న్యాయవాదుల రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం చేయాలని హైకోర్టు న్యాయవాది భానుమూర్తి బాల డిమాండ్ చేశారు. హైదరబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..న్యాయవాదులు సామాన్యులకు న్యాయం అందించడమే లక్ష్యంగా పనిచేస్తారని, కాని తమకు ఎలాంటి రక్షణ చట్టాలు లేకపోవడం వల్ల దాడులు, దౌర్జన్యాలు, హత్యాయత్నాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయస్థానాలు, న్యాయవాద సంఘాలు బాధిత న్యాయవాదులకు అండగా నిలబడాలని భానుమూర్తి బాల కోరారు. న్యాయస్థానాల్లో అనేక కేసులు పెద్ద ఎత్తున పెండింగ్‌లో ఉన్నాయని, ఫలితంగా ఒక్కోసారి క్లయింట్లే న్యాయవాదులపై దాడులకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయని అన్నారు. సత్వర న్యాయంపై దృష్టిపెట్టాలని, కోర్టుల్లో కేసు కేసుల లిస్టింగ్ త్వరిగతిన జరిగేలా చూడాలని, ప్రభుత్వం తరపున కౌంటర్లు వేగంగా దాఖలయ్యేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. న్యాయవాదులకు నైపుణ్యాభివృద్ధి కోసం శిక్షణా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. తప్పుడు కేసులను ప్రోత్సహించే వారిపై చర్యలు తీసుకోవాలని, బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలన్నారు. సీనియర్ సిటిజన్లకు ఉచిత న్యాయ సహాయం, ఆర్థిక సాయం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. కోర్టుల్లో అనేక పోస్టులు ఖాళీగా ఉన్నాయని, తక్షణమే న్యాయమూర్తులు, కోర్టు సిబ్బంది సంఖ్య పెంచాలని, పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

## వర్షా కాలం నేపథ్యంలో జీహెచ్‌ఎంసీ కమిషనర్ కీలక సూచనలు



**చట్టం, మన్సురాబాద్:** వర్షాకాలంలో ఎలాంటి వరద ముంపు సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు. ఎల్బీనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ హేమంత కేశవ్ పాటిల్ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్బీనగర్ సర్కిల్ 3, 4, 5 కు చెందిన కార్పొరేటర్లు, సంబంధిత అధికారులతో నిర్వహించిన రివ్యూ మీటింగ్ కి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ సర్కిళ్ల పరిధికి చెందిన అధికారులు ఆయా డివిజన్లకు చెందిన కార్పొరేటర్లను సమన్వయ పరుచుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు అభివృద్ధి పనులను చేపట్టాలని సూచించారు. వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, కొవిడ్ తదితర వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రీమాన్‌సూన్ క్లీనప్ పేరుతో నగర పరిశుభ్రత కోసం స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని 150 డివిజన్లలో 24 బృందాలను ఏర్పాటు చేశామని ప్రతి టీమ్‌లో 14 మంది వర్క్ చేస్తారని చెప్పారు. ఈ టీంలలో ప్రతి డిపార్ట్ మెంట్‌కు చెందిన అధికారులు,సిబ్బంది ఉంటారని అన్నారు. సంబంధిత అధికారులు ప్రతి బస్తీ, గల్లీలలో తిరుగుతూ శానిటేషన్, గార్బేజ్ తదితర సమస్యలను పరిష్కరిస్తారని చెప్పారు. శానిటేషన్ సిబ్బంది కొరత వల్ల కాలనీలలో పరిశుభ్రత పనులు చేపట్టడం ఇబ్బందిగా మారిందని కార్పొరేటర్లు తన దృష్టికి తీసుకువచ్చారని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులను పెంచే విషయాన్ని త్వరలో సంబంధిత అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. సరూర్‌నగర్ చెరువులో మురుగునీటి కలయిక వలన సమస్యలు తలెత్తుతున్నాయని దీనివలన ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నట్లు కార్పొరేటర్లు తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. సరూర్‌నగర్ చెరువు వద్ద ఎస్టీపీ ఏర్పాటు విషయాన్ని పరిశీలిస్తామని తెలిపారు. ఇంట్లోని చెత్తాచెదారంతో పాటు కొత్తగా నిర్మిస్తున్న భవనాల వ్యర్థ శిథిలాలు, పాత భవనాలకు చెందిన శిథిలాలను ఇష్టానుసారంగా రోడ్లపై వేస్తే జరిమానాలు వేస్తామని హెచ్చరించారు. చెత్త వ్యర్థాలను వేసేందుకుగాను నగరంలోని పలు ప్రాంతాలలో రాంకీ సంస్థ సహకారంతో సుమారు 750 డస్ట్ బిన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మ్యాన్ హోళ్ళు, నాలాలలో చెత్తా చెదారం వేయడాన్ని ప్రజలు మానుకోవాలని సూచించారు.

## తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చరిత్రాత్మకం: శ్రీనివాస్ గౌడ్



**చట్టం, తెలుగు యూనివర్సిటీ:** తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర చారిత్రాత్మకమని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఈ నెల 31న జలవిహార్‌లో నిర్వహించనున్న టీజేఎఫ్ రజతోత్సవాల వాల్ పోస్టర్‌ను మంగళవారం గన్ పార్క్ లోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారని అన్నారు. ఉద్యోగాలను కూడా లెక్క చేయకుండా సమైక్యాంధ్రలో తెలంగాణ జర్నలిస్టులు ఉద్యమించారని పేర్కొన్నారు. 31న జలవిహార్‌లో నిర్వహిస్తున్న టీజేఎఫ్ రజతోత్సవాలను విజయవంతం చేయాలని శ్రీనివాస్ గౌడ్ కోరారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం :సజ్జనార్




**చట్టం:** టీజీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం కట్టుబడి ఉందని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పెండింగ్ అంశాలను దశల వారీగా పరిష్కరిస్తామని స్పష్టం చేశారు. హైదరాబాద్ బాగ్‌లింగంపల్లిలోని టీజీఎస్ఆర్టీసీ కళాభవన్‌లో రాష్ట్రస్థాయి ఎంప్లాయ్ వెల్ఫేర్ బోర్డు సభ్యులతో యాజమాన్యం మంగళవారం సమావేశమైంది. ఈ సమావేశానికి సంస్థ ఎండీ వీసీ సజ్జనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో కలిసి ఆయన వెల్ఫేర్ బోర్డు సభ్యుల నుంచి సూచనలు, సలహాలను స్వీకరించారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీసీ సజ్జనర్ మాట్లాడుతూ.. నిబద్ధతతో పనిచేస్తూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేస్తోన్న ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమానికి యాజమాన్యం ప్రాధాన్యం ఇస్తోందని, ప్రతి నెల ఒకటో తేదీన జీతాలు చెల్లింపు, 21 శాతం ఫిట్ మెంట్‌తో 2017 పీఆర్సీ, 2013 ఆర్పీఎస్ బాండ్ల డబ్బుల విడుదలతో పాటు పెండింగ్ డీఏలను మంజూరు చేసిందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన 2,350 మంది సిబ్బంది కుటుంబసభ్యులకు కారుణ్య నియామకాల ద్వారా ఉద్యోగాలను కల్పించామని వివరించారు. మెడికల్ అన్ ఫిట్ అయిన మరో 537 మందికి ఉద్యోగాలిచ్చామని వెల్లడించారు. ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ గ్రాండ్ హెల్త్ ఛాలెంజ్ కార్యక్రమం ద్వారా ప్రతి ఉద్యోగికి హెల్త్ టెస్ట్ లు చేశామని, ఫలితంగా 726 మంది ఉద్యోగులకు, 184 మంది ఉద్యోగుల జీవిత భాగస్వామ్యులను ప్రాణాప్రాయం నుంచి సంస్థ కాపాడిందని గుర్తు చేశారు. మహాలక్ష్మి పథకం అమలుతో పెరిగిన పనిభారాన్ని తగ్గించేందుకు తాత్కాలికంగా డ్రైవర్, కండక్టర్ పోస్టులకు నియామకాలు చేపడుతుంటే.. కొందరు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారని సజ్జనార్ తెలిపారు. ఆర్టీసీలో 3,036 రెగ్యులర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, సాంకేతిక కారణాల వల్ల నియామక ప్రక్రియలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. ఆ నియమాకాలు కచ్చితంగా జరుగుతాయని, అందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. తమ మనుగడ కోసం ఐదారు నెలలుగా కొందరు రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నా.. ఉద్యోగులు ఎంతో సమయమనంతో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులను రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీ కొనుగోలు చేసేలా అవకాశం కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరామని అన్నారు. యాజమాన్యం తీసుకునే నిర్ణయాల వెనుక ఉద్యోగుల, సంస్థ ప్రయోజనాలే ఉంటాయో తప్ప.. ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలు ఉండవని అన్నారు. ప్రతి నిర్ణయం చాలా పారదర్శకంగానూ, సంస్థ నియమ నిబంధనలకు లోబడే ఉంటుందని వివరించారు. యాజమాన్యానికి, సిబ్బందికి వెల్ఫేర్ బోర్డు సభ్యులు అనుసంధానకర్తల్లాగా పనిచేయాలని సూచించారు. ప్రతి సమస్యను పై అధికారుల దృష్టికి స్వేచ్ఛగా తీసుకురావాలన్నారు.

## శిల్పారామం సందర్శించిన ఆఫ్రికా మీడియా డెలిగేట్స్

**కొండాపూర్:** హైదరాబాద్ మాదాపూర్‌లోని శిల్పారామాన్ని మధ్య, పశ్చిమాఫ్రికా దేశాల మీడియా ప్రతినిధులు, కంటెంట్ క్రియేటర్స్ సందర్శించారు. ఈ సందర్భంగా వారికి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను పలువురు కళాకారులు నృత్యరీతిలో తెలియజేశారు. శిల్పారామంలో పల్లెటూరి వాతావరణంలో ఏర్పాటుచేసిన చేనేత హస్తకళ ఉత్పత్తులను ఆఫ్రికా మీడియా డెలిగేట్స్ ఆసక్తిగా తిలకించారు. వాటిలో తమకు నచ్చినవి కొనుగోలు చేశారు. ఈ కార్యక్రమంలో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు చెందిన అధికారిణి కృతిక భరద్వాజ్, ఐఎఫ్ఎస్ అధికారి అన్నపూర్ణ సింగ్ తదితరులు పాల్గొన్నారు.



# అర్హులైన నిరుపేదకీ అందించాలనేదే ప్రభుత్వ లక్ష్యం

- ప్రభుత్వ పథకాల అమలుపై రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సమీక్ష
- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వెల్లడి



**చట్టం, నిర్మల ప్రతినిధి :** అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదు నుంచి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు లతో కలిసి సి ఎం జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అన్ని జిల్లాలలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలిగేలా ప్రవర్తించే అధికారులు, మిల్లర్లపై చర్యలకు ఉపేక్షించవద్దని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం 64.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఇందుకు 12,184 కోట్లు చెల్లించామని అన్నారు. ఇప్పటికే 90 శాతం ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి అయిందని తెలిపారు. ధాన్యం కొన్న 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో నకిలీ విత్తనాలను పూర్తిస్థాయిలో నియంత్రించాలని సి ఎం అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు స్వయంగా విత్తన దుకాణాలను తనిఖీలు చేస్తూ నకిలీ విత్తనాలను నియంత్రించాలని అన్నారు. నకిలీ విత్తనాల సరఫరా, అమ్మకం దారులపై పిడి చట్టం నమోదు చేయాలని తెలిపారు. పంటల సాగుకు తగినన్ని విత్తనాలను, ఎరువులను అందుబాటులో ఉంచుకోవాలన్నారు. ఎక్కడ కూడా విత్తనాల ఎరువుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలలో పైలెట్ ప్రాజెక్టుగా ఒక మండలం చొప్పున అమలుపరిచిన భూభారతి చట్టం విజయవంతం అయిందని, త్వరలోనే పూర్తిస్థాయిలో భూభారతి చట్టాన్ని అమలు చేస్తామని అన్నారు. జూన్ 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు భూభారతి మూడవ దశ గ్రామ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కలెక్టర్లది కీలక బాధ్యత అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను సరఫరా చేస్తున్నామని, నిర్మాణ ధరలను నియంత్రించేందుకు మండల స్థాయిలో ధరల నియంత్రణ కమిటీలు ఏర్పాటు చేసి నిర్మాణ సామాగ్రి, మ్యాన్ పవర్ ధరలను నియంత్రణలో ఉంచాలన్నారు. ఇండ్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని తెలిపారు. నిర్మాణంలో అధునాతన సాంకేతిక పద్ధతులను వినియోగించి నిర్మాణ ఖర్చులను తగ్గించాలని సూచించారు. అన్ని జిల్లాల ఇన్ ఛార్జ్ మంత్రులు ఈనెల 29, 30వ తేదీలలో ఆయా జిల్లాలలో పర్యటించి సమీక్షలు నిర్వహించి 1వ తేదీ లోపు నివేదికలను అందించాలన్నారు. జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని సి ఎం ఆదేశించారు. వర్షాకాలం కాలానుగుణ వ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు ముందస్తు చర్యలను తీసుకోవాలన్నారు. అన్ని జిల్లాలలో సరిపడినన్ని మందులు, తగినంత మంది వైద్యులు, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కలెక్టర్లంతా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ఇప్పటికే జిల్లాలో 1 లక్షా 30 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. మిగిలిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అధికారులంతా కొనుగోలు ప్రక్రియను పర్యవేక్షించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసానికి సంబంధించి లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్నకళ్యాణి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికులు పోరాటాలకు సన్నద్ధం చేయాలి



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** సంక్షోభంలోయున్నచేనేతపరిశ్రమ రక్షించుకోవడానికి కార్మికుల సమస్యల పరిష్కారానికి నేతన్నలందరినీ సంఘటిత పరిచి సమైక్య పోరాటాలకు సమాయత్తం చేయాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. హైదరాబాద్ హిమాయత్ నగర్ లోని రాజ బహదూర్ గౌర్ హాలులో జరిగిన చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సమావేశానికి చేపూరి ధనుంజయ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న వెంకట్రాములు ప్రసంగిస్తూ 11 ఏండ్ల మోడీ పాలనలో నేతన్నల బ్రతుకులు పెనం మీద నుండి పొయ్యి మీద పడ్డచందంగా తయారైనదన్నారు. చేనేత ఎడలఏమాత్రం చిత్తశుద్ధియున్న జి ఎస్ టి ని తక్షణమే రద్దు చేయాలన్నారు. నేటికీ ప్రత్యక్షంగా పరోక్షంగా కొట్లాది మంది చేనేతపై ఆధారపడి జీవిస్తున్నారని, తగినవిధంగా నిదులు కేటాయించి కార్మికులకు పనికల్పించి గిట్టుబాటు కూలీ లభించేలా చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లక్ష్మీనర సయ్య ప్రసంగిస్తూ ఎన్నికల ముందు చేసినవాగ్దానాలను ప్రభుత్వం తక్షణమే అమలుపరచాలని, సహకార రుణాల మాఫీ ,ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు మరియు టెస్కోకు వెంటనే ఎన్నికలు జరపాలన్నారు. జల్ది రాములు, కోట రాజయ్య, పెండెం సర్వేశం , లింగబత్తిని రామకృష్ణ, ఎస్. సత్తయ్య, ఎం. కృష్ణమూర్తి ,సిహెచ్ .వెంకటేశ్వర్లు,కె. సంపత్, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షుడుగా పెండెం సర్వేశం. చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా జమ్మికుంట కు చెందిన పెండెం సర్వేశం ను సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు..

## డంపింగ్ యార్డ్ లోని బయోమైనింగ్ ద్వారా వచ్చే ఎరువు పరిశీలన


**చట్టం, కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గంలో ఈరోజు రెవెన్యూ ఏ సీ ఎల్ బీ మున్సిపల్ ప్రత్యేక అధికారి బీఎస్ లత, డంపింగ్ యార్డు లోని బయో మైనింగ్ ద్వారా వచ్చే ఎరువు పరిశీలించి రేగుంట లో ఉన్నటువంటి నర్సరీని పరిశీలించారు. బీఎస్ లత మాట్లాడుతూ రాబోయే వర్షాకాలం దృష్ట్యా ప్రజలకు ఇచ్చే రకరకాల పూల మొక్కలను నాటాలని రోడ్డుకి ఇరువైపులా అవెన్యూ ప్లాంటేషన్ నాటాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మేట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టీ మోహన్, ఆర్డీవో నక్క శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, డి ఈ నాగేశ్వరరావు, ఏ ఈ తిరుపతి, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్టి ఎలువులపై అధికారులతో సమీక్షా




**చట్టం న్యూస్ మోస్రా :** ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాన్సువాడ శాసనసభ్యులు హైదరాబాద్ లోని తన కార్యాలయంలో బాన్సువాడ గ్రామీణ మండలం సిద్దాపూర్ రిజర్వాయర్ నిర్మాణ పనులపై, బాన్సువాడ నర్సింగ్ కళాశాల పనులపై, రాష్ట్ర వ్యవసాయ శాఖ అందిస్తున్న పచ్చిరొట్ట ఎరువుల (జిలుగు,పిల్లి పెసర) పంపిణీకి సంబంధించి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ గోపి తో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎరువులు, పచ్చిరొట్ట (జిలుగు, పిల్లి పెసర) ఎరువులు ముందస్తుగా రైతులకు అందుబాటులో ఉంచాలని ఎక్కడ ఎరువుల కొరత రానివ్వద్దని సూచించారు. రాష్ట్రంలోనే బాన్సువాడ నియోజక వర్గంలో ముందుగా ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానున్న సందర్భంగా రైతులకు ఎలాంటి కొరత లేకుండా ఎరువులు, పచ్చిరొట్ట ఎరువులు కొరత పంపిణీ చేయాలని సూచించారు. బాన్సువాడ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనుల విషయంలో R&B CE రాజేశ్వర్ తో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణం పూర్తి అయినందున మిగతా చిన్న చిన్న పనులను తొందరగా పూర్తి చేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు. సిద్దాపూర్ రిజర్వాయర్ పనులపై ఇరిగేషన్ CE శ్రీనివాస్ తో సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ రిజర్వాయర్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలి బాన్సువాడ నియోజకవర్గం ప్రధానంగా వ్యవసాయ ఆధారితం సిద్ధాపూర్ రిజర్వాయర్ నా ఆశయం, ఈ ప్రాంతంలోని 14,000 ఎకరాల మెట్ట భూములకు పుష్కలంగా నీళ్ళు అందాలి. ఆర్థికంగా రైతులు స్థిరపడాలని నా కల భవిష్యత్తులో సిద్దాపూర్ రిజర్వాయర్ అయకట్టు సస్యశ్యామలంగా ఉండాలి అనేది నా ఉద్దేశ్యం రూ. 258 కోట్ల రూపాయల వ్యయంతో, ఒక టిఎంసి కెపాసిటీ తో నిర్మిస్తున్నామన్నారు. రిజర్వాయర్ కట్టతో పాటుగా పొలాలకు నీళ్ళందించే కుడి, ఎడమ కాలువల పని కూడా త్వరిత గతిన పూర్తి చేయాలి భవిష్యత్తు తరాల రైతులు సాగునీటికి ఇబ్బందులు లేకుండా పంటలు పండించుకోవాలి గిరిజనులు, మెట్ట ప్రాంత రైతులకు సాగునీరు అందించాలని కష్టపడి సిద్దాపూర్ రిజర్వాయర్ కట్టిస్తున్నాము ఈ సమావేశాలలో ఇరిగేషన్ CE శ్రీనివాస్ , R&B CE రాజేశ్వర్ , నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి భూలక్ష్మి , ఇతర అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ విద్యా సంస్థను మూసి వేయండి..



**చట్టం ప్రతినిధి కామారెడ్డి :** కామారెడ్డి జిల్లా కేంద్రంలో గల నారాయణ విద్యా సంస్థకు ఎలాంటి పర్మిషన్ లేకుండా అడ్మిషన్లు తీసుకుంటున్నారని, విద్యాశాఖ అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని టీజీవీబీ ఆధ్వర్యంలో నారాయణ పాఠశాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా టీజీవీబీ నాయకులు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నారాయణ విద్యా సంస్థకు ఎలాంటి పర్మిషన్ లేదని, పర్మిషన్ ఉందని చెప్పి పాంప్లెంట్ చూయించుకుంటూ విద్యార్థులను పాఠశాలలో చేర్పించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నారని మండిపడ్డారు. కామారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారిని అడుగుతే నారాయణ విద్యా సంస్థకు ఎలాంటి పర్మిషన్ ఇవ్వలేదని చెప్పడం జరిగిందని, ఎలాంటి పర్మిషన్ లేకుండా నారాయణ విద్యాసంస్థలో ఇప్పటివరకు 140 విద్యార్థులను పాఠశాలలో చేర్చుకున్నారని అన్నారు. ఇప్పటికైనా వెంటనే విద్యాశాఖ అధికారులు పాఠశాలను మూసివేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే టీజీవీబీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు రాస్తా రోకోలు చేస్తామని హెచ్చరించారు.

## రామాలయం పూజలో పాల్గొన్న డీసీసీ అధ్యక్షులు



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్ల మోస్రా మండల్ కేంద్రంలోని మోస్రా రామాలయంలో శనీశ్వరుని జయంతి సందర్భంగా డిసిసి అధ్యక్షులు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి పూజలు నిర్వహించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొత్తిమీర కార్ లక్ష్మణ్, కిసాన్ కేత అధ్యక్షులు తోటరాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు హరి నారాయణ, సైనాపురం నరసారెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంతియాజ్, ఓ, బి సి కార్యదర్శి సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మాన్ గాం ఎత్తిపోతల పథకాన్ని భ్రష్టు పట్టించారు

- గత పాలకుల నిర్లక్ష్యమే రైతులకు శాపం
- ఇందిరమ్మ హౌజింగ్ లో అవకతవకలు జరగకుండా చూడండి
- స్థానిక ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్



**చట్టం, ముధోల్ :** గత పది సంవత్సరాల కాలంలో నియోజకవర్గ పాలకుల మూలంగా రైతులకు శాపంగా మారిందని 100 కోట్ల రూపాయల నిధులతో నిర్మించిన బ్రహ్మాన్ గాం ఎత్తిపోతల పథకాన్ని భ్రష్టు పట్టించారని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అన్నారు. ముధోల్ మండలంలోని బ్రహ్మాన్ గాం గ్రామంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క గ్రామ పంచాయతీ భవన కార్యాలయ ప్రారంభోత్సవం, పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి హాజరైన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే నారాయణరావ్ పటేల్ హాయంలో నిధులు మంజూరు అయితే, వేణు గోపాల చారి హ యంలో ప్రారంభమయ్యాయని, ఆ తర్వాత పది సంవత్సరాల కాలంలో రైతాంగానికి చుక్క సాగునీరు అందకపోవడం పాలకుల నిర్లక్ష్యమే కారణమని అన్నారు. నాలుగు వేల ఎనిమిది వందల ఎకరాలకు సాగునీరు అందించడం లక్ష్యంగా ఏర్పాటుచేసిన ఈ ఎత్తిపోతలకు పథకం లక్ష్యం నెరవేరలేదన్నారు. ట్రాన్స్ఫార్మర్లు, పరికరాలు ఎత్తుకు పోతుంటే, సంబంధిత అధికారులు, పాలకుల నిర్లక్ష్య వైఖరి అద్దం పట్టిందన్నారు. ఈ విషయంపై పదేపదే తాను అసెంబ్లీలో మాట్లాడడం మూలంగా నీటిపారుదుల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి 4 కోట్ల 40 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారని ఈ సందర్భంగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెప్పారు. పనులు పూర్తికాగానే ఎత్తిపోతల పథకం మూలంగా ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలంగా మారుతుందన్నారు. తలాపునే గోదావరి నది ఉన్న ఆ జలాలను వినియోగించుకోవడంలో పది సంవత్సరాల్లో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నందుకు మంత్రి సీతక్కకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ పథకంలో అవకతవకలు జరుగుతున్నాయని, నిరుపేదలకు ఇండ్లు కేటాయించాల్సిందిగా కోరారు. అసలైన పేదలకు ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత మంత్రిగా,ఎమ్మెల్యేగా మనపై ఉందన్నారు. ఈ విషయంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క సానుకూలంగా స్పందించారు. ఇందిరమ్మలో అవకతవకలు జరిగితే జిల్లా కలెక్టర్ కు, ఎంపీడీవోకు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, స్థానిక ఎమ్మెల్యే రామారావు పటేల్, ఖానాపూర్ ఎమ్మెల్యే వేడుమ బొచ్చు పటేల్, బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనందరావు పటేల్, గ్రామస్తులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాసరమ్మవారికి భారీ ఆదాయం



**చట్టం, బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రం చేతుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో ఆలయ ప్రధాన ఉండితోపాటు ఆలయాల ఉండిలను మంగళవారం లెక్కించారు అమ్మవారి 60 రోజుల ఆలయ హుండీ లెక్కింపు చేపట్టిన దేవస్థాన కార్యనిర్వహణాధికారి దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ఆదిలాబాద్ జిల్లా వ్యవస్థాపక ధర్మకర్త శరత్ పాఠక్ నేతృత్వంలో భక్తులు సుదుల దూర ప్రాంతాల నుండి వచ్చి అక్షర వ్యాసం కుంకుమార్చన ప్రత్యేక పూజలు జరిపి తమ మొక్కలు తీర్చుకొని అనంతరం హుండీలో తమకు తోచిన బంగారం వెండి డబ్బుల రూపంలో కానుకలు వేయగా ఈ ఆదాయం సమకూరింది 60 రోజుల హుండీ ఆదాయం ఈ క్రింది విధంగా సమకూరినది నగదు డెబ్బై ఏడు లక్షల డెబ్బైఏడు వేల ఏడు వందల నలభై ఆరు రూపాయలు మాత్రమే (77,77,746/) మిశ్రమ బంగారం 126 గ్రాములు మిశ్రమ వెండి 03 కిలోల 440 గ్రాములు విదేశీ కరెన్సీ 17nos నోట్లు వచ్చాయని ఆలయ అధికారులు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే, సుధాకర్ రెడ్డి దేవస్థాన పర్యవేక్షకులు శివరాజ్దే వస్థాన వైదికపరిపాలనా సిబ్బంది, ఎన్.ఎం.ఆర్ బాసర పోలీస్ స్టేషన్ హోంగార్డ్ సిబ్బందితోపాటు సీసీ కెమెరాల మధ్య గట్టి బందు బస్తు చేపట్టారు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ సిబ్బంది, బాసర పోలీసు సిబ్బంది, దేవస్థాన హోం గార్డ్స్వా గ్దేవి సొసైటి సభ్యులు లలితా సేవా ట్రస్ట్ రాజన్న సిరిసిల్ల జిల్లా వార్లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని కొనిపించిన ఇందల్వాయి సొసైటీ



**చట్టం, ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని ఇందల్వాయి గ్రామంలో అకాల వర్షాలకు ప్రభుత్వం కానీ, అధికారులు కానీ చేసేదే ముంటుందని, రైతులు తమ ధాన్యాన్ని కాపాడిన కోంత మంది రైతుల వరి ధాన్యం తడిచి పోయిందని అయిన ప్రభుత్వ ఆదేశాల మేరకు కోనుగోలు చేసిన మని, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కుమార్ గత రెండు రోజుల క్రితం ఇందల్ వాయి వరి కోనుగోలు కేంద్రం సందర్శించారని, సోమవారం కలెక్టరేట్ లో ఫిర్యాదు చేశారని కాని లేని పోని అరోపణలు చేయడం సమంజసం కాదని సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి అన్నారు.మంగళవారం ఇందల్ వాయి సహకార సొసైటీ లో విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉందని సివిల్ సప్లై అధికారులకు వరి ధాన్యం ఎలాగున్నా కొనుగోలు చేయాలని ఆదేశాలు తీసుకొని రావాలని అలా కాకుండా లేనిపోని చేసి ఆరోపణాలు చేసి రైతులకు ఇబ్బందుల పాలు చేయొద్దన్నారు. ఇంతకుముందు సహకార సొసైటీ పరిధిలోనే తిరంగపేట్ కొనుగోలు కేంద్రం ఉండేదని ఈసారి ఐకెపి వారికి కొనుగోలు కేంద్రం అప్పగించారని, ఆ రైతుకు సంబంధించిన ఏప్రిల్ 24న కాంట చేయడం జరిగిందని, అ రైతుకు సంబంధించిన వరి ధాన్యం అలాగే ఉండిపోవడంతో మే నెల 12న ఐకెపి వారు సొసైటీ కు అప్పగించారని, అ రైతుకు సంబంధించిన 700 పై చిలుకు బస్తాల ధాన్యం సరిగ లేక తిరిగి వచ్చిందని, దానికి సంబంధించిన రైతు తనే రైస్ మిల్లుకు వెళ్లి మాట్లాడడం జరిగిందన్నారు. ఒక క్వింటాల్కు 18 కిలోల చొప్పున కటింగ్ చేస్తున్నామనడం పెద్ద తప్పు అన్నారు. ఏ రైతు వద్ద కూడా కటింగ్ చేయకుండానే కొనుగోలు చేయడం జరుగుతుందని లేనిపోని అర్పణాలు చేయొద్దని సూచించారు. రాజకీయ పార్టీల నాయకులు కొనుగోలు కేంద్రాలను పరిశీలించి నప్పుడు వరి ధాన్యం పరిశీలించి మొలకెత్తిందని చెప్పడం వల్ల రైస్ మిల్లు యజమానులు అలాంటి ధాన్యాన్ని కొనడానికి వెనుకంజ వేస్తున్నారన్నారు. రాజకీయ పార్టీల నాయకులు రైతులకు మేలు చేసే విధంగా చూడాలే తప్ప ప్రతిదానికి భూతద్దంలో చూపుతూ ఎమ్మెల్యేకు, కాంగ్రెస్ నాయకులపై నిరాధారణమైన అరోపణాలు, అబండాలు వేయడం మానుకోవా లన్నారు. ఇప్పటికే సహకార సొసైటీ పరిధిలో 70 లారీలలో ధాన్యం తరలించడం జరిగిందని ఇందల్వాయి గ్రామంలో చాలా ఆలస్యంగా వరి వేయడంతో ఆలస్యంగానే పంట చేతి కొచ్చింద న్నారు. దీనిలో ఎవరి తప్పిదం లేదన్నారు. సివిల్ సప్లై అధికారులతో మాట్లాడి లోడింగ్ అన్లోడింగ్ త్వరగా చేయిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. సొసైటీ పరిధిలో ఆయా గ్రామాల్లోని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కొనుగోలు పూర్తయ్యాయని చైర్మన్ చింతలపల్లి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డైరెక్టర్లు సుధాకర్ నాయక్, నామాల గంగాధర్ తదితరులు ఉన్నారు.

## గర్భిణీ స్త్రీ లు వ్యాయామం చేయాలి



**చట్టం, ఇందల్వాయి :** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి నందు గర్భిణీ స్త్రీలకు వైద్యాధికారి డా॥ శుశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆరోగ్య విద్య పై అవగాహన కల్పించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయాలనీ సూచించారు. మానసిక శారీరక ఆరోగ్యం కొరకు ఖచ్చితంగా శారీరక శ్రమ చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవం కొరకు తగిన యోగ చేయాలని గర్భిణీ స్త్రీ లచే చేయించారు. గర్భిణీ స్త్రీ లు పౌష్టికాహారం తీసుకోవాలి. తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలి. ఐరన్ ఫోలికాసిడ్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఖచ్చితంగా గర్భిణీ స్త్రీ లచే ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు తినిపించాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం అమ్మఒడి ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయుష్ వైద్యధికారిణి డా॥ భువన, ఆరోగ్య విస్తరణ అధికారి వై. శంకర్, ఆరోగ్య పర్యవేక్షకులు దేవపాలం, ఆరోగ్య కార్యకర్తలు సంతోషి, మమత, ఇందిరా, గంగుబాయి, ఆనంద్,ఫార్మసిస్ట్ విజయలక్ష్మి, ల్యాబ్ టెక్నీషియన్ అనిత తదితరులు పాల్గొన్నారు.

## పలు దుకాణాల్లో విత్తన తనిఖీ చేసిన ఏడీఏ



**చట్టం, నారాయణఖేడ్ :** సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండలం లోని పలు విత్తన దుకాణాలను ఖేడ్ సహాయ వ్యవసాయ సంచాలకులు నూతన్ కుమార్ మంగళవారం తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఖరీఫ్ సాగు కోసం తెచ్చిన విత్తనాలను ఆయన పరిశీలించారు. అన్ని రకాలైన పత్తి విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. ఈ పాస్ మిషన్ ద్వారానే రైతులకు ఎరువులు అందించాలని చెప్పారు. ఎప్పటి కప్పుడు స్టాక్ వివరాలు రిజిస్టర్లో నమోదు చేయాలని, స్టాక్ వివరాలు బోర్డుపై తప్పకుండా సూచించాలన్నారు. పక్కనున్న రాష్టాలకు మన విత్తనాలను అమ్మారాదని అన్నారు.

## భూమి వివాదం కోసం మహిళా హత్య



**చట్టం జుక్కల్:** కామారెడ్డి జిల్లా జుక్కల్ మండలం హంగర్గా గ్రామంలో జాదవ్ రావు సాబ్ పటేల్ మరియు జాదవ్ పండితరావు పటేల్ కొన్ని రోజుల నుండి భూమి విషయంలో తగాదాలు జరుగుతున్నది మంగళవారము రోజు మధ్యాహ్నం సుమారు ఒంటిగంట ప్రాంతంలో రావు సాబ్ వేసిన జొన్న చేను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు కోసుకొని వెళుతున్నారని రావు సాబ్ భార్య జాదవ్ లక్ష్మీబాయి చూడగా మీరు ఎవరు అని అడగగా వారి బావ కొడుకు జాదవ్ బాలాజీ ఆమె బావ పండితరావు వీరికి వాగ్ వివాదం జరిగింది ఈ భూమి మాది అంటే మాది అని కొట్లాడు కోవడంతో బాలాజీ అనే అతను రావు సాబ్ భార్యను గొడ్డలితో మెడ పైన నరకడం జరిగింది ఆమె అక్కడికక్కడే మృతి చెందింది మృతురాలి కుమారుడు జాదవ్ విటల్ తండ్రి రావు సాబ్ ఫిర్యాది మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై భువనేశ్వర్ తెలిపారు

## మాతృశక్తి దుర్గా వాహిని ఆధ్వర్యంలో తిరంగ యాత్ర




**చట్టం రామగుండం :** విశ్వహిందూ పరిషత్ మాతృ శక్తి దుర్గావాహిని ఆధ్వర్యంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులపై భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సందర్భంగా విశ్వహిందూ పరిషత్తు మహిళా విభాగం ఆధ్వర్యంలో తిరంగా యాత్ర కార్యక్రమం నిర్వహించారు. సూర్యదేవర జ్యోతి కోట తిరుమల మాట్లాడుతూ జమ్మూ కాశ్మీర్లోని పహల్గాంలో హిందూ యాత్రికుల పైన పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదుల దాడికి మారణ హోమానికి వ్యతిరేకంగా భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధూర పేరుతో ఉగ్రవాదుల చర్యకు 100 రెట్లకు దీటుగా ఉగ్రవాదులను మట్టి పెట్టడం జరిగింది ఈ ఆపరేషన్స్ సింధూర్ మహిళా శక్తిని ముందు పెట్టి మహిళలు ఏ రంగంలో తక్కువ కాదని భారత దేశంలో ప్రతి మహిళ శక్తివంతమైనదని మా దేశంలోని మహిళా ఎంత శక్తివంతమైనదో భారత ఎయిర్ ఫోర్స్ కల్నల్ వ్యోమిక సింగ్ కల్నల్ సోఫియా ఖురేషి పాకిస్తానికే కాకుండా ప్రపంచ దేశాలకు అర్థమయ్యే విధంగా ఆపరేషన్ సింధూర్ మహిళల నాయకత్వంలో విజయవంతం చేయడం జరిగిందని అన్నారు. భారతదేశం ప్రపంచానికి శాంతిని చూపించే దేశమని భారతదేశంలోని ప్రతి మహిళా ప్రపంచంలో శాంతిని కోరుకునే ఆదర్శప్రాయమైన మహిళా శక్తి కలదని భారత దేశంలోని ధర్మ గ్రంధాలు ఆనాటి నుండి ఈనాటి వరకు మంచి భావన నేర్పుతున్నాయని అన్నారు పాకిస్తాన్ దేశం భారతదేశం పైన ఎటువంటి దుశ్చర్యకు పాల్పడిన భారతదేశంలోని మహిళలు బుద్ధి చెప్పడానికి సరిపోతారని అన్నారు రానున్న రోజుల్లో ప్రతి ఇంటి నుండి భారత రక్షణ శాఖలో ఒక్కొక్కరిని చేర్పించాలని భారతదేశాన్ని కాపాడుకోవడానికి ప్రతి కుటుంబం భారతదేశంలోని ప్రతి మహిళ శక్తి ఏంటో చూపించాలని సమాజానికి పిలుపునిచ్చారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన సందర్భంగా మహిళా శక్తిని చూపిన భారత ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నగర కార్యదర్శి మ్యాడగోని రవీందర్ సూర్యదేవర జ్యోతి మాతృ శక్తి నగర సంయోజిక భవాని దుర్గా వాహిని కోటతిరుమల విశ్వహిత సేవా ట్రస్ట్ ఆరెల్లి మమత దీప్తి ఇందిరా ప్రమీల ప్రమీల మల్లేశ్వరి వర్షిత భాగ్యలక్ష్మి తదితర 100మంది మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సంఘం భవన నిర్మాణం కొరకు నిధులు అందించాలి




**చట్టం, నవీపేట్ :** నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామ గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సంఘ భవనం నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయాలని నిజామాబాద్ ఎంపీ ఆఫీసులో మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవీపేట్ మండలం నాళేశ్వర్ గ్రామంలో గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు సంఘ భవనం నిర్మాణం చేపట్టగా భవన నిర్మాణం కొరకు నిధులు అవసరం ఉండగా నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ వారి ఆఫీసులో కలసి నిధులు మంజూరు కొరకువినతి పత్రాన్ని అందించగా వారు సానుకూలంగా స్పందించి విశ్వబ్రాహ్మణ సంఘం భవన నిర్మాణం కొరకు 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. గాయత్రి విశ్వబ్రాహ్మణ సంఘ భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేయించడానికి సహకరించిన బోధన్ నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, నవీపేట్ మండల అధ్యక్షులు దృగసరిన్ కు విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రాణాలు పోయినా పర్వాలేదు...



**చట్టం, భైంసా :** ప్రాణాలు పోయినా పర్వాలేదు బుద్ధుడు విగ్రహం పునః ప్రతి స్థాపన చేసుడే అని రాళ్ళ బోరిగాం దళిత ప్రజలు ప్రభుత్వ అధికారుల పై సవాల్ విసిరారు. బుద్ధ అంబేద్కర్ పరిరక్షణ కమిటీ ముధోల్ ఆధ్వర్యంలో భైంసా పట్టణంలోని మంగళవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రిలే నిరాహార దీక్షా లో రెండవ రోజు ప్రశాతంగా కొనసాగింది.ప్రభుత్వం అధికారులు ఈ నెల 30 వరకు అదే భూమిలో బుద్ధుడు విగ్రహం ఏర్పాటు చేయకుంటే ముధోల్ నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాల దళిత ప్రజలు కలసి ఛలో బోరిగాం కార్యక్రమం ఏర్పాటు చేస్తామని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ కి ప్రజలతో గుణపాఠం తప్పదు



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** పద్మశాలీలు ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉండాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం సిద్దిపేట నియోజకవర్గ పద్మశాలీలకు 5లక్షల విలువ కలిగిన 50 కుట్టు మిషన్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు ఆర్థికంగా బలోపేతంగా ఉండాలని ఆకాంక్షించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పద్మశాలీలు, చేనేత కార్మికులకు రుణమాఫీ చేశామని తెలిపారు. జాకట్ మగ్గాలు, సిద్దిపేట గొల్లభామ చీరలకు అంతర్జాతీయ ఖ్యాతి తీసుకొచ్చామని చెప్పారు. నేత కార్మికులకు చేతినిండా పని కల్పించి ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ కడవేర్గు రాజనర్సు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలు విసిగి పోయారని తెలిపారు. రాబోయే సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. పద్మశాలి సమాజం సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కస్తూరి సతీష్ మాట్లాడుతూ పద్మశాలి మహిళలు కుట్టు మిషన్ ద్వారా ఆర్థిక స్వాతంత్రం పొంది పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని, ఆర్థికంగా బలోపేతం కావాలని ఆకాంక్షించారు.

